


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY


సంపుటి 10 | సంచిక 153 | కర్నూలు | ఆదివారం జూన్ 29 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi




## పివికి చంద్రబాబు, లోకేశ్ ఘన నివాళి





అమరావతి,జూన్28((శ్రీచక్ర) : మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు 104వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. పీవీని స్మరించుకున్నారు. ఆయన తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలను దేశ పరిస్థితిని మార్చేశాయని గుర్తు చేసుకున్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ ప్రధాని అంటూ కొనియాడారు. 'భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారి 104వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉండగా ప్రధాని బాధ్యతలు స్వీకరించి ఆర్థిక సంస్కరణల ద్వారా దేశగతిని మార్చిన పీవీ ఎప్పటికీ స్ఫూర్తిగానే నిలుస్తారు. ఆ మహనీయుడి స్మృతికి మరొక్క మారు నివాళి అర్పిస్తున్నాను' అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

## మోదీకి ధర్మ చక్రవర్తి బిరుదు ప్రదానం

న్యూఢిల్లీ:(శ్రీచక్ర) జైన సన్యాసి ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహరాజ్ శతాబ్ది ఉత్సవాలు సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి 'ధర్మ చక్రవర్తి' బిరుదును శనివారంనాడు ప్రదానం చేశారు. ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహరాజ్‌కు ఏడాది పొడవునా నిర్వహించే జాతీయ నివాళికి నాంది పలుకుతూ ఈ శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. జైన నేత ఆధ్యాత్మిక, పండిత వారసత్వాన్ని స్మరించుకునేందుకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ఢిల్లీలోని భగవాన్ మహావీర్ అహింసా భారత్ ట్రస్టు సహకారంతో ఈ శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ధర్మ చక్రవరి బిరుదును ప్రధాని స్వీకరిస్తూ, తనను తాను ఈ బిరుదుకు అర్హుడనని భావించడం లేదని, అయితే



సాధువుల నుంచి ఏది స్వీకరించినా దానిని ప్రసాదంగా స్వీకరించాలనేది మన సంస్కృతి అని చెప్పారు. ఈ ప్రసాదాన్ని తాను వినయంగా స్వీకరిస్తూ తల్లి భారతికి అంకితమిస్తున్నానని అన్నారు.ఆచార్య విద్యానంద్ జీ 1987 జూన్ 28న 'ఆచార్య' బిరుదును అందుకున్నారని ప్రధాని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఇది కేవలం గౌరవం కాదని, జైన సంస్కృతిని సంయమనం, కరుణతో అనుసంధానించే పవిత్ర ధార అని అన్నారు. క్రమశిక్షణ, సన్యాసి జీవితాన్ని గుర్తుచేసే వేడుకలు ఇవని పేర్కొంటూ ఆచార్యకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహరాజ్ స్మారక పోస్టల్ స్టాంపును ప్రధానమంత్రి మోదీ, కేంద్ర సంస్కృతి, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ విడుదల చేశారు. దీనికి ముందు 'లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహరాజ్' పేరుతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మోదీ, షెకావత్ సందర్శించారు. ఆచార్య ఆధ్యాత్మిక ప్రయాణంలోని కీలక ఘట్టాలను గుర్తు చేసే కుడ్యచిత్రాలను ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు.

## ఉద్దానం పేజ్ -2 మంచినీటి పథకానికి శంకుస్థాపన

### ప్రజలకు సేవ చేయడమే కటూమి లక్ష్యం

### కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు




శ్రీకాకుళం,జూన్28(శ్రీచక్ర) ప్రభుత్వాన్ని ఎదిరిస్తే ప్రభుత్వ పథకాలు కట్ చేయడం వంటి సంస్కృతి మా కూటమి ప్రభుత్వానికి లేదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో పర్యటించిన ఆయన.. పాతపట్నంలో 265 కోట్ల రూపాయలతో చేపట్టనున్న ఉద్దానం పేజ్ -2 మంచినీటి పథకానికి శంకుస్థాపన చేశారు.. పాతపట్నం నియోజకవర్గంలోని బూరగాం గ్రామంలో 265 కోట్ల రూపాయలతో ఉద్దానం పేజ్ -2 మంచినీటి పథకం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం లాగా ఇసుక మాఫియా, భూధందాలు, లిక్కర్ మీద సొమ్ము చేసుకోవడం లేదన్నారు.. ప్రభుత్వాన్ని ఎదిరిస్తే ప్రభుత్వ పథకాలు కట్ చేయడం వంటి సంస్కృతి కూడా మా కూటమి ప్రభుత్వానిది కాదన్నారు.. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు స్వాతంత్రం వచ్చేటట్లుగా స్వేచ్ఛగా ప్రభుత్వ పథకాలు పొందుతున్నారని పేర్కొన్నారు.. ప్రజలు ఎవరైనా సమస్యలు పరిష్కరించుకుంటే మమ్మల్ని అక్కడికక్కడే నిలదీస్తే మేం వారిపై ఎటువంటి అధికార జులుం ప్రదర్శించకుండా.. సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు. మరోవైపు, శ్రీకాకుళం జిల్లాలో ఇండియా టర్న్స్ పింక్ సంస్థ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అఃూఖీ ద్వారా మహిళలకు ఉచిత బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు.. ఈ కార్యక్రమం ద్వారా శ్రీకాకుళం జిల్లాలోని 10,000 మంది గ్రామీణ మహిళలకు ఉచితంగా బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ సదుపాయం కల్పించబడుతుంది. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం మహిళలో అవగాహన పెంపొందించి క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం, తద్వారా జీవితాలను రక్షించడం అన్నారు.. ఈ కార్యక్రమంలో నాతో పాటు ంంఎ చైర్మన్ విపిన్ కుమార్, ఊఖీ సభ్యులు శ్రీనివాస్, ఇండియా టర్న్స్ పింక్ అధికారులు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఎమ్మెల్యేలు గొండు శంకర్ ,బగ్గ రమణ మూర్తి పాల్గొన్నారు. గ్రామీణ సమాజాలలోని మహిళలకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ మరియు ముందస్తు రోగ నిర్ధారణ సేవలను అందించేందుకు మేం కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.

## చంద్రబాబు రీకాల్ కార్యక్రమం హాస్యాస్పదం

### జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి వాసంశెట్టి సుభాష్

కోనసీమ,జూన్28(శ్రీచక్ర ): రీకాలింగ్ చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో పేరిట వైసీపీ కార్యక్రమం నిర్వహించడం అత్యంత హాస్యాస్పదమని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నో హామీలు అమలు చేయలేదని విమర్శించారు. సీపీఎస్ రద్దు, మద్యపాన నిషేధం, వికలాంగుల పింఛన్ల పెంపు, ప్రత్యేక హోదా, 30 లక్షల ఇళ్ళ నిర్మాణం వంటి హామీలు అమలు చేయలేదన్నారు. జగన్ (ఈనీసపఙస అఓ జా ఏజీణజీని) ఐదేళ్లలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సర్వ నాశనం చేశారని మండిపడ్డారు. కమీషన్‌ల కోసం అమర్‌రాజా,



కియా వంటి కంపెనీలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారు జగన్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని లేని రాష్ట్రం చేశారన్నారు. నా ఎస్సీ, నా బీసీ, నా ఎస్టీలు అంటూ వారికి ఒక రుణం కూడా మంజూరు చేయలేదని విమర్శలు గుప్పించారు. ఎస్సీలకు సంబంధించి 26 పథకాలను రద్దు చేసింది జగన్ ప్రభుత్వం అంటూ విరుచుకుపడ్డారు. అనేక కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి రాజకీయ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారు గానీ ఒక్క పైసా కూడా కార్పొరేషన్‌లకు వేయలేదన్నారు. ప్రజలు జగన్‌ను విశ్వసించలేదని.. అందుకే 11 సీట్లకు పరిమితం చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రజలు జగన్‌ను అంత దారుణంగా చీదరించుకున్నా బుద్ధిలేకుండా రీకాలింగ్ చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో పేరిట వైసీపీ కార్యక్రమం చేపట్టడం దారుణమంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ వాళ్ళ పరిస్థితి నూతిలో కప్పల మాదిరిగా ఉందని మంత్రి వాసంశెట్టి సుభాష్ వ్యాఖ్యలు చేశారు.

## విజయనగరం ఉగ్రకుట్ర లింకుల కేసు

### ఎన్ఐఏకు బబదిలీ చేస్తూ ఆదేశాలు

అమరావతి,జూన్28((శ్రీచక్ర) : విజయనగరం ఉగ్రకుట్ర లింకుల కేసు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు బదిలీ అయింది. సిరాజ్ ఉర్ రెహ్మాన్, సయ్యద్ సమీర్‌ల ఉగ్రకుట్ర కేసును కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఏపీ ప్రభుత్వం ఎన్ఐఏకు అప్పగించింది. ఇద్దరు నిందితులు హైదరాబాద్, విజయనగరంతో పాటు దేశంలోని పలు చోట్ల బాంబు పేలుళ్లకు కుట్ర ప్లాన్ చేశారు. సిరాజ్, సమీర్‌లు ప్రస్తుతం విశాఖ సెంట్రల్ జైల్లో ఉన్నారు. త్వరలోనే నిందితులు ఇద్దరినీ ఎన్ఐఏ అదుపులోకి తీసుకోనుంది. ఇద్దరినీ ఎన్ఐఏకు అప్పగించేందుకు విజయనగరం పోలీసులు సన్నాహాలు చేస్తున్నారు. విజయనగరంకు చెందిన సిరాజ్ ఉర్ రెహ్మాన్ హైదరాబాద్‌తో పాటు పలు రాష్టాల్లో్ ఉగ్రవాద భావజాలం ఉన్న వారితో ఏర్పాటు చేసుకున్న సంబంధాలు, ఇతర కార్యకలాపాలపై ఎన్ఐఏ కొన్ని నెలలుగా కన్నేసి ఉంచింది. సికింద్రాబాద్ బోయగూడకు చెందిన సయ్యద్ సమీర్‌తో కలిసి సిరాజ్ భారీ పేలుళ్ల కుట్రకు పథకం రూపొందించి.. అమలు చేసే దశలో దొరికిపోయాడు. మే 16న సిరాజ్, సమీర్‌లను విజయనగరం టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు కోర్టులో పిటిషన్ వేయగా.. అందుకు న్యాయస్థానం అంగీకరించింది. ఎన్ఐఏ, యాంటీ బాంబ్ స్క్వాడ్, మిగిలిన యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ విజయనగరంలో ఇద్దరినీ వారం రోజుల పాటు విచారించారు. గడువు ముగిసిన వెంటనే సిరాజ్, సమీర్‌లను కోర్టులో హాజరుపర్చగా.. మరోసారి రిమాండ్ విధించడంతో విశాఖ సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి ఆధారాలపై ఇంకా లోతైన దర్యాప్తు అవసరమని ఎన్ఐఏ భావించింది. కేసును ఎన్ఐఏకు అప్పజెప్పాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ తాజాగా ఆదేశాలను జారీ చేసింది.

## మహా న్యూస్ పై దాడిని తీవ్రంగా ఖండించిన చంద్రబాబు, లోకేష్



హైదరాబాద్, 28 (శ్రీచక్ర) జూన్: తెలుగు న్యూస్ టీవీ ఛానల్ 'మహా న్యూస్' హైదరాబాద్ ప్రధాన కార్యాలయంపై దుండగులు దాడి చేశారు. కర్రలు, రాళ్లతో ఆఫీస్ మీద దాడి చేసి బిల్డింగ్ అద్దాలు, కార్ల అద్దాలు పగులగొట్టారు. కర్రలతో ఆఫీస్ లోకి చొరబడేందుకు ప్రయత్నించారు. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఘటనపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు.ఏపీ సీఎం చంద్రబాబు ఈ ఘటనపై సోషల్ మీడియా ఫ్లాట్ ఫాం ట్విట్టర్లో స్పందించారు. ' హైదరాబాద్ మహా టీవీ హెడ్ ఆఫీసుపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజావాణి వినిపించే మీడియాపై దాడి ప్రజాస్వామ్యంపై దాడిగానే పరిగణించాలి. మహా టీవీపై దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కథనాలు,ప్రసారాల పట్ల అభ్యంతరాలు ఉంటే, తెలియజేయవచ్చు. వివరణ కోరవచ్చు, ఖండన అడగవచ్చు. ఇటువంటి దాడులు క్షమార్హం కాదు. మహా యాజమాన్యానికి సంఘీభావం తెలుపుతున్నాను.' అని చంద్రబాబు అన్నారు.ఇక, మంత్రి నారా లోకేష్ కూడా మహాన్యూస్ పై దాడిని ఖండించారు. 'తెలుగు రాష్ట్రాల్లో ( ఛానల్ కార్యాలయంపై దుండగులు దాడి చేసి విధ్వంసం సృష్టించడం దారుణం. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు చోటు లేదు. బెదిరింపులు, దాడులతో మీడియాను కట్టడి చేయాలనే ఆలోచన మంచిది కాదు. ప్రజలు, సమాజం దీన్ని ఆమోదించరు. మహా న్యూస్ యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టులకు సంఘీభావం తెలుపుతున్నాను.' అని లోకేష్ అన్నారు.

## కాంగ్రెస్ పాలనతోనే దేశం సుభిక్షం

### బిజెపికి తొత్తులుగా కూటమి పార్టీలు

### తోడైన వైకాపా : వైఎస్ షర్మిల విమర్శలు

కాకినాడ,జూన్28(శ్రీచక్ర) : దేశంలో ప్రజలు సుభిక్షంగా, సంతోషాలతో ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ పాలన చాలా అవసరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికార కూటమిలోని పార్టీలైన టీడీపీ, జనసేనతో పాటు ప్రతిపక్ష వైసీపీ కూడా రాష్ట్రానికి విభజన హామీలను అమలు చేయకుండా అన్యాయం చేసిన బీజేపీకి తొత్తులుగానే వ్యవహరిస్తున్నాయని షర్మిల పేర్కొన్నారు. శనివారం కాకినాడలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో పార్టీ బలోపేతంపై సమావేశాన్ని నిర్వహించారు. మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలను వేసి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం నిమిత్తం తాను రాష్ట్రవ్యాప్త పర్యటనలు చేస్తున్నానని అందులో భాగంగా కాకినాడకు వచ్చానన్నారు. నాడు చంద్రబాబు, నేడు కూటమి ద్వారా బీజేపీకి పూర్తి మద్దతు ఇచ్చి రాష్ట్రానికి రావాల్సిన అన్ని హామీలను గాలికి వదిలేసారన్నారు. అలాగే అంతకుముందు జగన్ మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని చెప్పి స్వార్థం కోసం బీజేపీకి తొత్తుగా వ్యవహరించి రాష్ట్రానికి అన్యాయం చేశారన్నారు.

# సంపాదకీయం

## బనకచర్ల...మరో కాళేశ్వరం..!

బనకచర్లపై ఇరు రాష్ట్రాలతో సమావేశం ఏర్పాటు చేస్తానని కేంద్రమంత్రి పాటిల్ ప్రకటించిన నేపథ్యంలో ముందుగా ఇరు రాష్ట్రాలు కూర్చుని ఈ సమస్యపై చర్చించాలి. అలాగే కేంద్రం కూడా వివరాలు తెప్పించుకుని సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి. కెసిఆర్ కాళేశ్వరం చేపడతామని అన్నప్పుడు కేంద్రం ప్రేక్షక పాత్ర వహించింది. ఇవాళ లక్షకోట్లకు పైగా దుబారా అయ్యాయి. కాళేశ్వరం ఎటిఎంగా మారిందన్న మోడీ, అమిత్ షాలు ఏనాడూ నిలదీసి అడగలేదు. నిజాయితీగా ప్రశ్నించలేదు. విచారణకు ఆదేశించలేదు. ఇప్పుడు బనకచర్ల విషయంలో అలాంటి పొరపాట్లుజరక్కూడదు. ఎందుకంటే సాధ్యాసాధ్యాలపై కేంద్రం అధ్యయనం చేయించాలి. ఆర్థిక వనరులపై చర్చించాలి. బనకచర్ల ప్రాజెక్టు ఎత్తిపోతల ప్రాజెక్టు. కింది నుండి పైకి నీటిని ఎత్తిపోయడానికి 4,125 మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. ఇందుకు ప్రతి సంవత్సరం భారీగా ఖర్చు చేయాలి. నిపుణుల అంచనా ప్రకారం కొత్తగా సాగులోకి వచ్చే మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రతి సంవత్సరం ఒక ఎకరానికి రూ.50 వేలు ఖర్చు అవుతుంది. ఇంత ఖర్చును ఎవరు భరించాలన్నది చెప్పాలి. ఎందుకంటే కాళేశ్వరంలో ఇదే జరిగింది. కాళేశ్వరం కొనసాగించాలంటే విద్యుత్ వినియోగం తడిసి మోపెడు అవుతుంది. ఇది కళ్లముందు కనిపిస్తున్న సత్యం. దీనిని కాదని బనకచర్ల అంటూ చంద్రబాబు పలవరించడం, కేంద్రం తలూపడం సరికాదు. ఇకపోతే బిఆర్ఎస్ గత తప్పిదాలను పక్కన పెట్టి బనకచర్లపై ఏదో కొంపలు అంటుకున్నట్లుగా గగ్గోలు పెడుతోంది. ప్రాజెక్టులన్నీ దెబ్బతిన్నాయని, వాటికి ప్రమాదం పొంచివుందని అంటోంది. పదేళ్లపాటు లేని ప్రమాదం ఏడాదిన్నరలో ఎలా వచ్చిందో హరీష్ రావు, కెటిఆర్‌లు చెప్పాలి. గగ్గోలు పెడితే అబద్దాలు నిజాలై పోవు. కాళేశ్వంరపై ప్రజల దృష్టిని మళ్లించే ఎత్తుగడలో భాగంగా బిఆర్ఎస్ హంగామా చేస్తోంది. ఎందుకంటే ఓ పద్దతి ప్రకారం ప్రాజెక్టులు, బనకచర్ల, స్కూళ్లు, హాస్టళ్లు తదితర సమస్యలపై ప్రస్తావిస్తూ తెలంగాణ ఆగమై పోయిందన్న రీతిలో మాట్లాడుతున్నారు. బిఆర్ఎస్ నేతలు చేసే ఆరోపణలు నిజమైతే అందుకు వారే బాధ్యత వహించాలి. ఎందుకంటే పదేళ్ల పాటు తెలంగాణను ఏలింది వారే కనుక వారే సమాధానం చెప్పాలి. ఇకపోతే బనకచర్లపై ఎపిలో మాట్లాడి సాధ్యాసాధ్యాలు చర్చించాలి. ఎపి సిఎం చంద్రబాబు కూడా పోలవరం పూర్తి కాకుండానే ఇప్పుడు బనకచర్ల గురించి మాట్లాడుతున్నారు. అసలు లోటు బడ్జెట్‌లో ఉన్న సమయంలో దీనికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారో చెప్పడం లేదు. ఇది సాధ్యమా అన్నది చర్చించడం లేదు. విభజిత ఆంధ్రప్రదేశ్ తర్వాత పోలవరం ఆంధ్రకు వరం అంటూ హంగామా చేసిన నేతలే నేడు బనకచర్ల గురించి హడావుడి చేయడం వెనుక అనుమానాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు కూడా కారట్రాక్టర్ల, రాజకీయ నాయకుల ఆదాయం సమకూర్చేదిగా మారకూడదన్నదే సకలజనుల అభిప్రాయం. గోదావరి వరద నీటిని రాయలసీమలోని పెన్నా బేసిన్‌కు మళ్లించి తద్వారా రాయలసీమ, ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సాగునీరు ఇవ్వడం లక్ష్యంగా టిడిపి కూటమి ప్రభుత్వం చెబుతుంది. గోదావరి నుండి ప్రతి సంవత్సరం సుమారుగా రెండువేల టిఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతుంది. ఈ నీటిలో పదో వంతు కనీసం 200 టిఎంసిల నీటిని వెనుకబడిన జిల్లాలకు మళ్లిస్తే రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెరుగుతుందంటూ నేతలు చెబుతున్నారు. ఇందుకోసం రూ.80,112 కోట్లు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేసి, జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర కేబినెట్ అంగీకరించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహాయం చేయాలని ప్రధానమంత్రిని, కేంద్ర ఆర్థికమంత్రిని రాష్ట్ర ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులు ఢిల్లీ వెళ్లి కేంద్ర ఆర్థిక శాఖ, జలశక్తి శాఖ అధికారులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వడానికి 48 వేల ఎకరాల భూమిని సేకరించడం, సుమారు 27 కిలో మీటర్ల సొరంగం తవ్వడం, రూ.80 వేల కోట్లు పైగా ఖర్చు పెట్టడం సాధ్యమయ్యే పనేనా అన్న అనుమానాలు వస్తున్నాయి. కాళేశ్వరం తరహాలో కాంట్రాక్టర్లకు దోచిపెట్టేందుకే అన్న అనుమానాలు వస్తున్నాయి. అందుకే కేంద్ర అధికారులు ఆదిలోనే అడ్డువేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ తోపాటు ఇతర హామీలు అమలు చేయడానికి ఖజానా ఖాళీ అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం రూ.80 వేల కోట్ల భారీ ఖర్చుతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తాననడం అనుమానాలకు తావిస్తోంది. ఇది సాధ్యమేనా అని అనేకమంది ఇప్పటికే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అఖిలపక్ష సమావేశం వేసి, నీటిపారుదలరంగ నిపుణుల అభిప్రాయాలను, సూచనలను తీసుకోవడం ప్రభుత్వ కనీస బాధ్యత. ఆ తరవాతే దీనిపై ముందుకు సాగాలి. దీనికన్నా ముందు పోలవరం సజావుగా పూర్తి కావాలి. పోలవరం బాధితులు ఇప్పటికే రోడ్డున పడ్డారు. వారిని ఆదుకునే ప్రయత్నాలు ముందుకు సాగడం లేదు. భూములు, ఇళ్లు కోల్పోయిన గిగిరిజనులు గౌరవంగా బతికేలా చేయాలి. అమరావతికి భూమలు ఇచ్చిన రైతులు కూడా దర్జాగా బతకగలగాలి. ఇవన్నీ చేయకుండా, నిపుణలుతో చర్చించకుండా ముందుకు సాగాలనుకోవడం చంద్రబాబుకు తగనిపని. ఈ ప్రాజెక్టు గేమ్ చేంజర్, సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు, హైబ్రిడ్ యాన్యూటీ (హమ్) స్కీమ్ అని చెబుతున్నారు. ప్రాజెక్టులు కట్టి, నీటిపారుదల అభివృద్ధి చేస్తే ఎవరికి అభ్యంతరం వుండదు. కానీ గత ఐదేళ్ల చంద్రబాబు ప్రభుత్వ హయాలో అలా జరగలేదు. ఉమ్మడి ఎపిలో కూడా చంద్రబాబు అనేక ప్రాజెక్టులు చేపట్టినా పూర్తిచేయలేక పోయారు. గత కొన్ని దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన అనేక సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కాలేదు. అవేవీ వ్యవసాయాభివృద్ధికి తోడ్పడలేదు. కానీ కాంట్రాక్టర్లకు, అధికార పార్టీల నాయకులకు ప్రధాన ఆదాయ వనరులుగా మారాయి. అందుకు పోలవరమే సాక్ష్యం.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం





కర్నూలు , జూన్ 28 (శ్రీచక్ర): రోడ్డు భద్రతపై ప్రతి శనివారం ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

## శ్రీ రాఘవేంద్ర స్వామి సీఘ్ర దర్శనానికి ఎవ్వరూ డబ్బులు చెల్లించి మోస పోవద్దు -మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు



మంత్రాలయం , జూన్ 28, (శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి సీఘ్ర దర్శనానికి ఎవ్వరూ డబ్బులు చెల్లించి మోస పోవద్దని మఠం మేనేజర్ ఎస్కే శ్రీ నివాసరావు భక్తులకు సూచించారు. శనివారం అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ భక్తులు ఎవరు కూడా సీఘ్ర దర్శనానికి డబ్బులు చెల్లించి మోస పోవద్దని శ్రీ మఠం అధికారులు మైకుల ద్వారా ప్రకటనలు చేస్తున్నామన్నారు. అలాగే రాఘవేంద్రస్వామి మఠంలో విక్రయించే పరిమళ ప్రసాదం తరహాలోనే నకిలీ ప్రసాదం విక్రయాలు జరుగుతున్నాయని ,భక్తులు మఠం ప్రసాదం కౌంటర్లు వద్ద మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. గతంలో కూడ ఫుడ్ ఇన్ స్పెక్టర్ పరిమళ ప్రసాదం వ్యవహారంపై ప్రైవేటు దుకాణాల్లో దాడులు చేసి కొన్ని షాపులలో నకిలి ప్రసాదం అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేశారని ఆయన తెలిపారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావతమైతే షాపు లీజు రద్దు చేయడం జరుగుతుందన్నారు .అయితే శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో పని చేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది, అటెండర్లు, పరిచయం ఉన్న బయటి వ్యక్తులు దళారులుగా మారి భక్తులకు మోసపూరిత మాటలు చెప్పి డబ్బులు వసూలు చేస్తూ లక్షలు సంపాదిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మంత్రాలయం ఆధ్యాత్మిక క్షత్రం ను వ్యాపార కేంద్రంగా దళారులు మార్చారని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ సమావేశంలో ధార్మిక అధికారి శ్రీపతిచార్ పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తులో యువత ఆరోగ్యం ఎంతో అవసరం





కర్నూలు స్పోర్ట్స్, జూన్ 28 (శ్రీచక్ర) :ఏ దేశ భవిష్యత్తు అయినా ఆదేశ యువత, బాలల మీద ఆధారపడి ఉంటుందని, వారు ఆరోగ్యంగా, క్రమశిక్షణతో ఉన్నప్పుడే ఆ దేశం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూల్ నగరంలో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లాల రగ్బీ పోటీలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొంటే ఆరోగ్యం, క్రమశిక్షణ అలబడుతుందని చెప్పారు. దేశ భవిష్యత్తు భావిభారత పౌరులైన చిన్నారులపై ఉందని, వారు క్రమశిక్షణ, అంకిత భావంతో ఎదిగినప్పుడే ఆ దేశం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలో అశాంతి నెలకొందని, వలు దేశాల మధ్య యుద్ధం కొనసాగుతుందని వివరించారు. ఇది ఆందోళనకర పరిణామం అని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు చదువుకోవడం, వ్యాపారాలు చేయడం, ఉద్యోగం సంపాదించడం, తమకున్న జ్ఞానాన్ని ఇతరులకు పంచడం వంటి మంచి కార్యక్రమాలు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. అలాగే ప్రతి ఒక్కరూ తమ జీవనశైలిలో మార్పులు తెచ్చుకుని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక ,శారీరక ఆరోగ్యంతో పాటు దేహదారుఢ్యం మెరుగుపడుతుందనిజ తద్వారా తామ ఎంచుకున్న రంగాలలో మరింత రాణించవచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆయన సూచించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో 40 సంవత్సరాల పైగా జీవించిన వారు ఈ భూమిపై తమ జీవన కాలంలో 50 శాతం పూర్తి చేసుకున్నారని, మిగతా కాలాన్ని తమకున్న జ్ఞానాన్ని ఇతరులకు పంచడం ద్వారా వారిని చక్కటి మార్గంలో మెరుగైన పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రపంచంలోని అన్ని దేశాలతో పోలిస్తే మన దేశం శాంతిని కోరుకుంటుందని, ప్రపంచశాంతి కోసం నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. మన దేశం తమంతకు తాముగా ఎవరిపై యుద్ధానికి వెళ్ళదని, అలాగని ఇతర దేశాలు మన దేశంపై దాడికి వస్తే దానిని తిప్పి కొట్టడానికి సిద్ధపడే విధంగా ఉండాల్సిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా ఉందని చెప్పారు. మనదేశంలో ధర్మం నాలుగు పాదాలపై నడిచిందని, అందుకే మన దేశం ప్రపంచ శాంతి కోసం ముందుకు సాగుతుందని చెప్పారు. రానున్న కాలంలో మన దేశం ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశాల్లో ముందు స్థానంలో ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రగ్బీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు, చిన్న సుంకన్న క్రీడాకారులు పాల్గొన్నారు.

## వదిలేది లేదంటున్న చెల్లెమ్మ...





ఏలూరు, జూన్ 28, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తనకు తాను ఏమనుకుంటుందో తెలియదు. వైఎస్ లెగసీ తనకే ఉందన్న భ్రమలో ఆమె ఉన్నట్లు కనపడుతుంది. అన్నపై పోరాటం చేయవచ్చు. ఇరువురి పార్టీలు వేరు కాబట్టి ఎవరూ వ్యతిరేకించరు. కానీ అదే పనిగా అధికార పార్టీ కంటే ఎక్కువగా సోదరుడిపైనా, ఆ పార్టీ పైన విమర్శలు చేస్తుండటం చూస్తే వైఎస్ షర్మిలలో ఫ్రస్టేషన్ పీక్స్ కు చేరకున్నట్లు కనిపిస్తుంది. ఏ చిన్న అవకాశాన్ని కూడా షర్మిల వదిలిపెట్టడం లేదు. బహుశ అధికార పార్టీ కంటే ఎక్కువగానే విమర్శలు చేస్తుండటం కొంత ఏవగింపుగా మారింది. కేవలం వైసీపీ అభిమానులకు మాత్రమే కాదు. కాంగ్రెస్ పార్టీలోని నేతలు, వైఎస్ తో సంబంధమున్న ముఖ్యమైన సీనియర్ నేతలు సయితం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.. ప్రజాసమస్యలపై పోరాటం చేసి ప్రజల్లోకి వెళ్లాలి. సోదరుడిని ఓడించాలంటే ఇది మార్గం కాదని వైఎస్ షర్మిలకు సన్నిహితులు, కుటుంబ సభ్యులు ఎవరు చెప్పినా ఆమె ఏకైక లక్ష్యం. జగన్ తిరిగి ముఖ్యమంత్రి కాకూడదనేలా అనిపిస్తుందని వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంలోని కొందరు చేస్తున్న వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆస్తుల వివాదాలే ఈ కక్ష్య లకు కారణం కావచ్చు. ఆస్తి పంచి ఇవ్వకపోవడం జగన్ తప్పు కావచ్చు. అయితే అది కుటుంబ పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి, సన్నిహితులు, బంధువుల మధ్య రాజీ కుదుర్చుకోవాల్సిన అన్నా చెల్లెళ్లు ఇద్దరూ ఆగర్భ శత్రువులుగా మారారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఇక్కడ ఉన్న వీరు కొట్లాడుకుంటూ, వీధి పోరాటాలు చేసుకుంటుంటే కొందరు ఆనందపడవచ్చేమో కానీ పైలోకంలో ఉన్న వైఎస్ ఆత్మ మాత్రం శాంతించిందనే అంటున్నారు. అసలు అధికార పార్టీ తప్పొప్పులను అప్పుడప్పుడు ప్రస్తావిస్తున్నప్పటికీ జగన్ విషయాన్ని పట్టుకుని లాగుతుండటంతో సొంత పార్టీలోనే అసమ్మతి గ్రూపులు బయలుదేరాయి. వైఎఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వచ్చింది సొంత ప్రయోజనాలు కోసమే కాని, పార్టీ బలోపేతం చేయడం కోసం కాదని పార్టీలో ని ముఖ్యనేతలే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. సుంకర పద్మశ్రీ వంటి వారు అయితే ఏకంగా జిల్లాల్లో షర్మిలకు వ్యతిరేకంగా సభలు పెట్టి కార్యకర్తలను ఏకం చేసే పనిలో ఉన్నారు.

## కమలం ఎందుకో సైలెంట్

విజయవాడ, జూన్ 28, వైసీపీ అధినేత జగన్ చేస్తున్న వ్యాఖ్యలపై కూటమి పార్టీలోని రెండు పార్టీలే ఎక్కువగా స్పందిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ ఎటూ అందులో ముందుంటుంది. ఇక జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కూడా జగన్ వ్యాఖ్యలకు గట్టిగానే కౌంటర్ ఇస్తున్నారు. కానీ మూడో మిత్రపక్షమైన భారతీయ జనతా పార్టీ మాత్రం జగన్ విషయంలో ఎందుకో మౌనంగా ఉన్నట్లు కనిపిస్తుంది. జగన్ చేసే విమర్శలను తిప్పికొట్టడానికి బీజేపీ నేతలు ఎవరూ పెద్దగా ముందుకు రావడం లేదు. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి నేతలు ఎవరూ జగన్ పై విమర్శలు చేయకపోవడం ఇప్పుడు ఏపీ పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారిందంటున్నారు. కనీసం రాష్ట్రంలో బీజేపీ లో ఉన్న జగన్ వ్యతిరేక నేతలు కూడా పెదవి విప్పడం లేదు. ధాని నరేంద్ర మోదీ నుంచి మొదలు పెడితే కేంద్ర మంత్రులు రాష్ట్రానికి వచ్చినా జగన్ ప్రస్తావన తేవడం లేదంటున్నారు తెలుగు తమ్ముళు . గతంలో రాష్ట్రానికి వస్తే మోదీ, నిర్మాలా సీతారామన్, అమిత్ షా వంటి వారు వచ్చినప్పుడు చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా విమర్శలు చేసే వారని, కానీ నేడు కేంద్ర మంత్రులు సయితం జగన్ పేరు ప్రస్తావించకపోవడం ఎక్కడో డౌట్ కొడుతుందని అంటున్నారు. రాజధాని అమరావతి పనుల రీలాంచ్ కు వచ్చిన సందర్భంలోనూ ప్రధాని నరేంద్ర మోదీ జగన్ పేరును తన ప్రసంగంలో చోటు ఇవ్వలేదు. ఇక జగన్ కు బీజేపీలో వ్యతిరేకులు రాష్ట్రంలో చాలా మంది నేతలున్నారు. పురంద్రీశ్వరి, సుజనా చౌదరి, సీఎం రమేష్ వంటి వారు కూడా మౌనంగా ఉన్నారు.. వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో ఇటీవల పొదిలి, రెంటపాళ్ల పర్యటనల్లో అపశృతి జరిగింది. పొదిలిలో వైసీపీ కార్యకర్తలు పోలీసులపై రాళ్లు రువ్వారంటూ కేసు నమోదయింది. అలాగే రెంటపాళ్ల పర్యటనలో జగన్ వాహనం కింద పడి సింగయ్య అనే వ్యక్తి మృతి చెందినట్లు మరో కేసు నమోదయింది. అయినా సరే టీడీపీ, జనసేన నేతలు మినహాయించి బీజేపీ నేతల నుంచి రియక్షన్ పెద్దగా రాకపోవడం తెలుగుదేశం పార్టీలో చర్చనీయాంశమైంది. టీడీపీ సోషల్ మీడియాలో కూడా పలువురు సైకిల్ పార్టీ అభిమానులు ఇదే అనుమానాలను ప్రశ్నిస్తున్నారు. జగన్ పట్ల అంత సాఫ్ట్ కార్నర్ కమలం పార్టీకి ఎందుకు వచ్చిందన్న ప్రశ్నలతో అధినాయకత్వాన్ని నిలదీస్తున్నారు. జగన్ పర్యటనలకు వస్తున్న ప్రజా స్పందనతో కేంద్ర ఇంటలిజన్స్ నివేదికలు ఏమైనా బీజేపీకి అందాయా? అన్న అనుమానాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర పార్టీ నుంచి ఆదేశాలు ఏమైనా వచ్చాయా? అని ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వంపై దారుణమైన విమర్శలు చేస్తున్నప్పటికీ కమలం పార్టీ నేతలు కామ్ గా ఎందుకుంటున్నారని? ఇదేదో లోపాయికారీ ఒప్పందంలా తమకు అనిపిస్తుందని కొందరు టీడీపీ సీనియర్ నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. అదే నిజమయితే కూటమికి భవిష్యత్ లో ఇబ్బందులు ఎదురు కాక తప్పదన్న విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి. ఎన్నికలకు ముందు విమర్శలుచేసిన వారు ఇప్పుడు చేయకపోవడాన్ని చాలా మంది సోషల్ మీడియా హ్యాండిల్స్ లో గుర్తు చేస్తున్నారు.

## అధికార పార్టీకి అనుకూలంగా నియోజకవర్గాలు...

విశాఖపట్టణం, జూన్ 28, ఏపీలో నియోజకవర్గాల పునర్విభజన అంశం మరోసారి తెరపైకి వచ్చింది. దేశవ్యాప్తంగా వచ్చే ఏడాది జనగణన ప్రారంభం కానుంది. దాంట్లోనే కుల గణన కూడా ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. దీంతో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కేంద్రం దృష్టి పెట్టే అవకాశం ఉంది. సాధారణంగా అధికార పార్టీ తమకు అనుకూలంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడంలో కొంతవరకు సక్సెస్ అవుతుంది. ప్రస్తుతం ఎన్డీఏలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో కూటమికి అనుకూలంగా పునర్విభజన జరుగుతుందన్న టాక్ నడుస్తోంది. 2009లో చివరిసారిగా నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. అప్పట్లో అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పునర్విభజన జరిగినట్లు వార్తలు వచ్చాయి. 2009లో రెండోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు పునర్విభజన దోహద పడిందన్న టాక్ నడిచింది. 2014లో రాష్ట్ర విభజన జరిగింది. అప్పట్లో నవ్యాంధ్రప్రదేశ్లో నియోజకవర్గాల పునర్విభజన చేపడతామని విభజన హామీల్లో సైతం పొందుపరిచారు. అయితే జనగణనతో పాటు కుల గణన జరగకపోవడంతో నియోజకవర్గాల పునర్విభజన చేయలేకపోయారు. వాస్తవానికి 2011లో జనగణన జరిగింది. సరిగ్గా పదేళ్లకు అంటే 2021లో జనగణన జరగాల్సి ్ల జనగణన జరగలేదు. ఇప్పుడు తాజాగా జనగణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. 2026లో జన గణన పూర్తి చేసి.. వెంటనే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని నిర్ణయించింది. అంటే 2029 నాటికి కొత్త నియోజకవర్గాల్లో ఎన్నికలు జరగనున్నాయి అన్నమాట. ఏపీలో ప్రస్తుతం 175 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 25 పార్లమెంట్ స్థానాలు కొనసాగుతున్నాయి. పునర్విభజనతో 225 కు అసెంబ్లీ స్థానాలు పెరగనున్నాయి. పార్లమెంటు సీట్లు సైతం పెరిగే ఛాన్స్ కనిపిస్తోంది. అయితే జనగణన తరువాతే దీనిపై స్పష్టత రానుంది. ప్రస్తుతం ఉన్న 25 లోక్సభ స్థానాలను ఒక్కో జిల్లాగా మార్పు చేశారు. అయితే నియోజకవర్గాల పునర్విభజనతో ఆరు నుంచి 8 వరకు ఎంపీ స్థానాలు మహిళలకు రిజర్వ్ చేయాల్సి ఉంటుంది.

# హైకోర్టు జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూలు జిల్లా ఎస్పీ



కర్నూలు, జూన్ 28(శ్రీచక్ర): కర్నూల్ నగరంలోని ప్రభుత్వ అతిధిగృహం లో హైకోర్టు జడ్జి మరియు కర్నూలు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ బి.ఎస్. భానుమతి గారిని కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

# హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి కృపా సాగర్ కు ఘన సన్మానం






కర్నూల్ లీగల్, జూన్ 28(శ్రీచక్ర): కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి ఎ. ఖీ. ఐ. కృపా సాగర్ ను న్యాయవాదుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు హరినాథ్ చౌదరి, వెంకటేశ్వర్లు శాలువా కప్పి మేమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు హైకోర్టు న్యాయమూర్తి, కర్నూలు జిల్లా కోర్ట్స్ పోర్ట్‌ఫోలియో జడ్జి బిఎస్. భానుమతి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి కృపా సాగర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ది, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు అండగా ఉంటున్నాం

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి టీజీ భరత్



కర్నూలు, జూన్ 28 (శ్రీచక్ర): ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలను ఆదుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం కర్నూలు నగరంలోని ఆయన కార్యాలయంలో 9 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు. జి.రాజుకు రూ.28వేలు, ఎన్.గిరిజా బాయ్‌కి రూ.55వేలు, ఎస్. బాలయ్యకు రూ.41,300, ఎం.లక్ష్మీదేవికి రూ.66,461, పి.రాజేష్ కుమార్ కు రూ.35వేలు, వి.సుబ్రహ్మణ్యంకు రూ.30,786, జి.సునీల్ కుమార్ రెడ్డికి రూ.1,31,655, రేష్మా అంజూమ్ కు రూ.83,826, కాసెట్టి మాధవికి రూ.32,255ల చెక్కులు మంత్రి టీజీ భరత్ అందజేశారు. మొత్తం రూ. 5,04,283ల చెక్కులు అందించినట్లు ఆయన తెలిపారు. ఆపద సమయంలో కర్నూలు నియోజకవర్గ ప్రజలను ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంత్రి టీజీ భరత్ కృతజ్ఞతలు తెలిపారు. చెక్కులు అందుకున్న వారు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి టీజీ భరత్ ల మేలు మరిచిపోలేమని సంతోషం వ్యక్తం చేశారు.

# వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ ని రైతులు వాడుకునేలా అవగాహన కల్పించాలి

**ఎన్టీఆర్ వైద్య సేవ సక్రమంగా అమలయ్యేలా విజిలెన్స్ కమిటీ వేసి పర్యవేక్షించాలి**

**20 ఏళ్లు దాటిన పాఠశాల భవనాల స్థితిని తనిఖీ చేయాలి**

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్**









కర్నూలు, జూన్ 28 (శ్రీచక్ర): వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ ని రైతులు వాడుకునేలా అవగాహన కల్పించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన వ్యవసాయం – అనుబంధ శాఖలు, వైద్యం ఆ ఆరోగ్యం, పారిశుద్ధ్యం, విద్య అంశాల పై జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రి టీజీ భరత్ తో పాటు కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా, ఎమ్మెల్సీ మధుసూదన్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్, వాల్మీకి సంఘం చైర్మన్ బొజ్జమ్మ, కర్నూలు, నంద్యాల జిల్లాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. వ్యవసాయంపై జరిగిన చర్చలో భాగంగా డ్రోన్‌ల మంజూరు కు సంబంధించి జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం 35 కాగాఇందులో 17 గ్రూపులను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయఅధికారివివరించగా,మిగిలిన రైతుగ్రూపులనుకూడా త్వరిత గతిన ఏర్పాటు చేసి లక్ష్యాన్నిసాధించాలని మంత్రి జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. డ్రోన్ స్ప్రేయర్ ల వల్ల కలిగే ప్రయోజనాలు, లబ్ది గురించి మండల వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా రైతులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. ఎన్టీఆర్ వైద్యసేవ పథకం ద్వారా నెట్వర్క్ ఆస్పత్రులు రోగుల నుండి డబ్బు తీసుకుంటున్నారని ఆదోని ఎమ్మెల్యే ప్రస్తావించగా మంత్రిస్పందించిపథకం సక్రమంగా అమలయ్యేలా విజిలెన్స్ కమిటీని వేసి పర్యవేక్షించాలని వైద్యశాఖఅధికారులను ఆదేశించారు. .ప్రభుత్వ ఆసుప్రతుల్లో ఆక్సిజన్ అంశంలో లక్షలు, కోట్లు ఖర్చు పెడుతున్నారని, అంత ధర ఉందా అని ఈ అంశం మీద దృష్టి పెట్టి, వెరిఫై చేయాలని మంత్రి డిఎంహెచ్ఓ ను ఆదేశిం చారు.. ఆసుపత్రులలో ఐసీయూ, తదితర విభాగాలకు సంబంధించిన ముఖ్యమైన పరికరాలను ఏఎంసి (అన్నువల్ మైంటెనెన్సు కాంట్రాక్ట్ ) లో కాకుండా సిఏంసి (కంప్రెహేన్సివే మైంటెనెన్సు కాంట్రాక్టు ) లో తీసుకోవాలని మంత్రి సూచించారు. పారిశుధ్యం అంశంపై చర్చలో భాగంగా బ్లీచింగ్ పౌడర్ లో నాణ్యత ఉండాలని, స్థానికంగా కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఒకే చోట నుంచి నాణ్యత గా ఉన్న బ్లీచింగ్ పౌడర్ సరఫరా చేస్తే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని మంత్రి తెలిపారు. విద్య పై చర్చలో భాగంగా ఉమ్మడి జిల్లాలో 20 నుండి 25 సంవత్సరాలు దాటిన పాఠశాలల భవనాల స్థితిని తనిఖీ చేయించాలని మంత్రి ఉమ్మడి జిల్లాల డిఈఓ లను ఆదేశించారు. పాతపడిన భవనాల్లో పిల్లలకు ప్రమాదాలు జరుగకుండా ముందుగానే ఈ అంశంపై చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. హంద్రీ నది మొదలు నుండి ఓల్డ్ టౌన్ చివర తుంగభద్రలో కలిసే వరకు సిల్ట్ బాగా పెరిగిపోయిందని, కొంచెం వరద వచ్చినా, సమీపంలో నివాసంఉండే ఇళ్లల్లోకి నీరు వెళ్లే అవకాశం ఉందన్నారు.. ప్రతిపాదనలు సిద్ధం చేయమని చెప్పామని , చేశారా అని మంత్రిఇరిగేషన్ ఎస్ఈ ని ఆరా తీశారు. ప్రతిపాదనలు పంపామని ఎస్ఈ మంత్రి కి తెలుపగా, అందుకు సంబంధించిన ఒక కాపీ తనకు కూడా ఇవ్వాలని మంత్రి ఇరిగేషన్ ఎస్ఈ ని ఆదేశించారు. ఎం ఎల్ సి మధుసూదన్ మాట్లాడుతూ కౌతాళం మండలంలో దాదాపు 300 ఎకరాల్లో పండ్ల తోటలు వేశారని, అయితే ఉద్యాన శాఖ అధికారులు రైతులకు సలహాలు, సూచనలు అందించడం లేదని ఎమ్మెల్సీ తెలిపారు.. జిల్లాలో పండ్ల తోటల విస్తీర్ణం పెంచే విధంగా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎమ్మెల్సీ కోరారు.

# పారదర్శకంగా బదిలీల ప్రక్రియ చేపట్టిన కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**ఉమ్మడి కర్నూలు జిల్లా చెందిన 839 మంది గ్రామ, వార్డు సచివాలయ మహిళా పోలీసులకు బదిలీలు**






కర్నూలు, జూన్ 28(శ్రీచక్ర): సాధారణ బదిలీల్లో భాగంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో వివిధ సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళా పోలీసులకు బదిలీల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ కౌన్సిలింగ్ కు మొత్తం 839 మంది బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహిళా పోలీసులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు ర్యాంకింగ్ ప్రకారం పిలిచి పారదర్శకంగా గ్రామ, వార్డు మహిళా పోలీసుల బదిలీలు చేపట్టామన్నారు. బదిలీలు కోరుకునే ఉద్యోగిని తన స్వగ్రామం/వార్డు ఉండే సచివాలయం మినహా ఇతర సచివాలయాలను కోరుకోవాలని, ఖాళీల వారీగా ఉన్న సచివాలయాల ఆప్షన్లను కంప్యూటర్ డిస్ప్లే తెర పై ఉంచామని, అందులో మీకు నచ్చిన సచివాలయాన్ని ఎంపిక చేసుకొనే అవకాశం కల్పించామన్నారు. విజువల్ ఛాలెంజ్ ( దృష్టి లోపం, అంధత్వం) , మెంటల్లీ డిసెబుల్డ్ (మేధో వైకల్యం), ట్రైబ్స్, దివ్యాంగులు, మెడికల్, స్పౌజ్, జనరల్ తదితరులను వారి సమస్యల ప్రాతిపదికను పరిగణనలోకి తీసుకొని ధ్రువీకరణ పత్రాలను వైద్యుల పర్యవేక్షణలో నిజ, నిర్ధారణ చేసుకుని పారదర్శకంగా బదిలీలు చేపట్టామన్నారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ బదిలీల ప్రక్రియ ముగిసిన తర్వాత జిల్లా కలెక్టర్ గారు ఇచ్చిన ఆర్డర్ ప్రకారం ట్రాన్స్ఫర్ ప్రోసిడింగ్స్ విడుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, మహిళా పియస్ డిఎస్పీ శ్రీనివాసాచారి , పోలీసు వేల్ఫేర్ డాక్టర్ స్రవంతి , సిఐలు తేజమూర్తి, ఆధిలక్ష్మీ, విజయలక్ష్మి , ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, డిపిఓ సిబ్బంది, పోలీసులు ఉన్నారు.

# చినుకు రాలదు నేల తడవదు

**జులై మాసం వచ్చిన మబ్బులతోనే సరిపెడుతున్న మేఘాలు,**





ఎమ్మిగనూర్, జూన్, 28( శ్రీ చక్ర):– కర్నూలు జిల్లాలోని జూన్ మొదటి వారంలో కురిసిన చిన్నపాటి వర్షాలకు అన్నదాతలు అధిక సంఖ్యలో పత్తిని సాగుబడి చేశారు. ఈసారి ఖరీఫ్ సీజన్ ప్రారంభం ముందే మిరిశాల కార్తిలో చిన్నపాటి వర్షాలు కురవడంతో అన్నదాతలు ముందుగానే పత్తిని అధిక సంఖ్యలో సాగుబడి చేశారు. ఈ సంవత్సరం ముందుగానే జూన్ ,జూలై మాషాల్లో అధిక వర్షాలు కురుస్తాయి అన్న నమ్మకం అప నమ్మకం అయిపోయిందని అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు పత్తిని సాగు చేసి పెట్టిన పెట్టుబడులు ఒక ఎకరాకు పదివేల రూపాయల నుండి 20వేల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టామని అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. జూన్ మాసమంతా ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు రాకుండా ఆకాశంలో మేఘాలన్ని చీకటి మబ్బులతోనే సరి పెట్టడంతో సాగు చేసిన పత్తి పంటలన్నీ భారీగా ఇదురుగాలులకు మలచిన చిన్న పత్తి మొక్కలన్ని వరుణుడు కరుణించకపోవడంతో పూర్తిగా ఎండు ముఖం పడుతున్నాయని అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాన దేవుడు కరుణించక, మొక్కకు నీటి దాహం తీర్చలేక గత 30 రోజుల కిందట నాటిన పత్తి విత్తనాలన్ని మొలకెత్తి చిన్న పైరుకావడంతోగాలికి,ఎండకు వేలాడుతూ నేలపైనే ఎండు ముఖం పెడుతున్నాయని కర్నూలు జిల్లాలోనీ ఎమ్మిగనూరు,మంత్రాలయం, పెద్దకడబూరు, కోసిగి, గోనెగండ్ల, నందవరం మండలాల ప్రజలు లబోదిబోమంటున్నారు. ఈసారి కర్నూలు జిల్లాలోని కొన్ని వేల హెక్టార్లలో పత్తిని సాగుబడి చేసిన అన్నదాతలకు పత్తి మొలకెత్తే పెరిగే దశలోనే జులై మాసం వచ్చినా కూడా వరుణుడు పూర్తిగా కరుణించకపోవడంతోకొన్ని వేల హెక్టార్లలో సాగుబడి చేసిన పత్తి పంటలన్నీ మొక్కలు మొదటి దశలోనే పూర్తిగా ఎండిపోవడానికి సిద్ధంగా ఉన్నాయని అన్నదాతలు త?ళి6:15 ఖఓ, 6/28/2025ి +91 97038 60909: తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మిగనూరు, మంత్రాలయం,కోసిగి, నందవరం,గోనెగండ్ల పెద్దకడబూరు, కౌతాళం, ఆదోని వివిధ మండలాల్లో అత్యధికంగా వేల హెక్టార్లలో పత్తిని సాగుబడి చేసుకుంటున్నా అన్నదాతలకు జూన్ నెలలో విత్తిన నాటి నుండే వరుణుడు సకాలంలో కురవక మేఘాలన్నీ వర్షం వచ్చే విధంగా చూపిస్తూ మబ్బులతోనే సరిపెట్టుకుంటూ కాలక్షేపం చేయడంతో వర్ణుడు జులై మాసం వచ్చినా కూడా ఇప్పటివరకు వర్షాలు సమృద్ధిగా కురువకపోవడంతో అన్నదాతలకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పత్తి పంటను వేల హెక్టార్లలో సాగుబడి చేసిన అన్నదాతలకు జూలై మొదటి వారంలో వర్షాలు కురవకపోతే అన్నదాతలు మరింత తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నదాతలు, రైతు కూలీ సంఘం నాయకులు,తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జులై మొదటి వారంలో వర్షాలు కురవకపోతే ఇప్పటివరకు సాగు బడి చేసిన పత్తి పంటలకు పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రాకుండా అన్నదాతలు మరింత తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందనీ వ్యవసాయ పరిశోధకులు భావిస్తున్నారు.

# పారదర్శకంగా సచివాలయ కార్యదర్శుల బదిలీలు

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు, జూన్ 28 (శ్రీచక్ర): రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 5 మార్గదర్శకాల ప్రకారం ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అర్బన్ సచివాలయాల కార్యదర్శుల బదిలీలు పారదర్శకంగా చేపట్టినట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. శనివారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని కౌన్సిల్ హాల్లో బదిలీలపై కౌన్సిల్ నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో మొత్తం 308 సచివాలయాలు ఉండగా, 173 అడ్మినిస్ట్రేటివ్, 235 ఎడ్యుకేషన్, 248 వెల్ఫేర్, 208 శానిటేషన్ కార్యదర్శులు ఒకేచోట ఐదేళ్లు పూర్తి చేసుకున్నారన్నారు. వీరికి ప్రస్తుతం పని చేస్తున్న వార్డు, వారి సొంత వార్డు మినహా ఇతర వార్డులకు బదిలీలు చేయనున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఆదివారం ప్లానింగ్, అమెనిటీస్ కార్యదర్శుల బదిలీలపై కౌన్సిల్ జరగనుందని వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఆర్ఓ జునైద్, ప్రజారోగ్య అధికారి విశ్వేశ్వర్ రెడ్డి, ఆదోని కమిషనర్ ఎం.క్రిష్ణ, నందికొట్కూరు కమిషనర్ బేబి, డోన్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, ఎమ్మిగనూరు కమిషనర్ ఎం.గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## వృక్షశాస్త్రంలో కణజాల వర్ధనం అంశంపై గౌరవ డాక్టరేట్ పట్టా పొందిన సట్ల రవి



నిర్మల్, జూన్ 28 (శ్రీచక్ర): శనివారం తమిళనాడులోని హోసూరు పట్టణములో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు నిర్వహించిన కాన్వకేషన్ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా , లోకేశ్వరం మండలం, బిలోలి గ్రామ వాసి "సట్ల రవి " వృక్షశాస్త్రంలో కణజాల వర్ధనం అను అంశంపై గౌరవ డాక్టరేట్ పట్టాను ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ అసిస్టెంట్ జడ్జి డాక్టర్ జె. హరిదాస్,110 సార్లు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు సాధించిన కరాటే మాస్టర్ డాక్టర్ కరాటే ఏపీ శ్రీనాథ్,కర్ణాటక ప్రభుత్వ మాజీ మంత్రి మరియు సంఘ సేవకులు ఏఎం . హిందాస్గేరి,రిటైర్డ్ మిలటరీ ఆఫీసర్,అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ లయన్ ఎస్బీ . చెబ్బి, అపోలో హాస్పిటల్ అండ్ కిమ్స్ హాస్పిటల్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ పూనమ్ మౌర్య, కిమ్స్ హాస్పిటల్ సీనియర్ లేబరేటరీ టెక్నికల్ ఆఫీసర్ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ మైక్రోబయాలజీ ఆఫీసర్ డాక్టర్ సి ఎల్ శివమూర్తి మరియు యూనివర్సిటీ అధికారుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా సట్ల రవి మాట్లాడుతూ, తాను ఎంతో కష్టపడి ఉన్నత చదువులు చదివి,నిర్మల్ జిల్లాలో వివేకనంద డిగ్రీ కళాశాల కుబీర్ ప్రిన్సిపల్గా విధులు నిర్వహిస్తూ, ఎంతో మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగిందన్నారు. తాను చేస్తున్న కృషికి ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు గుర్తించి ఎంతో ఉన్నతమైన, గౌరవప్రదమైన డాక్టరేట్ ను అందించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఇంతటి గొప్ప అవార్డు రావడానికి సహకరించిన, యూనివర్సిటీ అధికారులకు, మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## జిల్లా న్యాయ అధికారులకు "సివిల్ లా" అంశాలపై జిల్లా స్థాయి వర్క్‌షాప్





కర్నూలు లీగల్, జూన్ 28 (శ్రీ చక్ర):కర్నూలులోని జిల్లా కోర్టు ప్రాంగణం లో శనివారం "సివిల్ లా" అంశాలపై జిల్లా న్యాయ అధికారులకు జిల్లా స్థాయి వర్క్‌షాప్ జరిగింది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి అధ్యక్షతన జరిగిన ఈ వర్క్‌షాప్ కు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి మరియు కర్నూలు జిల్లా పరిపాలన న్యాయమూర్తి బి.ఎస్. భానుమతి, రిసోర్స్ పర్సన్స్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ వి.ఆర్.కె. కృపా సాగర్, రిటైర్డ్ జిల్లా న్యాయమూర్తి టి.వేణుగోపాల్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి భానుమతి మాట్లాడుతూ సెక్షన్9,లోక్ అదాలత్ అవార్డులు, అధికార పరిధి, సమస్యల రూపకల్పన మరియు తీర్పు రచనతో సహా సివిల్ ప్రొసీజర్ కోడ్ (అఖఅ)పై దృష్టి సారించలని సూచించారు. ఈ వర్క్‌షాప్‌లో కర్నూలు మరియు నంద్యాల జిల్లాల నుండి న్యాయ అధికారులు పాల్గొన్నారు.

## కోడుమూరు జనసేన ఇన్ చార్జ్ ను పరామర్శించిన మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న,

మంత్రాలయం , జూన్ 28,(శ్రీచక్ర) : కోడుమూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రాంబాబు ను మంత్రాలయం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ,రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ అధ్యక్షులు బి లక్ష్మన్న శనివారం కర్నూలు కళ్యాణి హాస్పిటల్ లో పరామర్శించారు. లివర్ దెబ్బతిన్న కారణంగా కర్నూల్ కళ్యాణి హాస్పిటల్ లో శస్త్ర చికిత్స చేశారు. విషయం తెలుసుకున్న నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న కర్నూలులో కళ్యాణి హాస్పిటల్ నందు రాంబాబును పరామర్శించి ఆరోగ్య విషయాలు తెలుసుకుని ధైర్యం చెప్పి,రూ. 10వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను కలిసి ధైర్యంగా ఉండాలని అన్ని విధాల అండగా ఉంటామని ,హామీ ఇచ్చారు. వీరితో పాటు బిజెపి రాష్ట్ర నాయకులు జగ్గాపురం చిన్న ఈరన్న ఉన్నారు.



# పట్టణంలో ఏ ఆర్ కె ఆర్ మున్సిపల్ హై స్కూల్ ఆకస్మిక తనిఖీ

**మధ్యాహ్న భోజన పథకం మెనూ వివరాలపై ఆరా**
**విద్యార్థులు వినియోగించే టాయిలెట్ పరిశీలన**
**ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరు పట్టిని పరిశీలించిన**
**జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**








భీమవరం జూన్ 28 (శ్రీ చక్ర )భీమవరం పట్టణం నాలుగువ వార్డులో ఉన్న అల్లూరి రామకృష్ణ రాజు మున్సిపల్ హై స్కూల్ (ఏ ఆర్ కె ఆర్) శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు వండి పెట్టే కిచెన్ రూమ్ ను, పరిసరాలను పరిశీలించారు. రాగి జావా తయారు ఎలా చేస్తున్నారు, ఈరోజు మెనూ ఏమిటి మెనూ ప్రకారం అన్ని కరెక్ట్ గా చేస్తున్నారా రైసు సరైన పరిమాణంలో కొలిచి వేస్తున్నారా వెయిటింగ్ మిషన్లు, ఉపయోగిస్తున్నారా అని పలు ఆరాలు తీశారు. పిల్లలకు పెట్టే ఆహారంలో ఎటువంటి అవకతవకులు జరిగిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కిచెన్ రూమ్ ఎప్పుడు పరిశుభ్రంగా ఉండాలని, కీటకాలు ఏమీ రాకుండా కిటికీలకు మెస్ వేయించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎక్కడపడితే అక్కడ కోడిగుడ్లు అట్టలు, అట్టపెట్టెలు, చెత్త పారవేయకుండా ఒకచోట ఉంచాలని స్కూలు ఆవరణ అంతా పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. టాయిలెట్ రూములను పరిశీలించి వాటిలో పైపులు పగిలి ఉ ఒడటం నీళ్లు సరిగా రాకపోవడం గమనించి వెంటనే రిపేరు చేయించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరు పట్టిని పరిశీలించారు. 6 మంది ఉపాధ్యాయులు రాకపోవడం గమనించి ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులను వివరణ అడుగుగా సెలవు పెట్టారని ఆన్నారు. ఆరుగురు ఒకేసారి సెలవుకు కారణాలు తెలపాలని అన్నారు. విద్యార్థులు కూడా ఎక్కువగా ఆఫ్ సెంట్ ఉండటానికి కారణాలను చెప్పాలని ఉపాధ్యాయులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు క్లాస్ రూమ్ కి వెళ్లి పిల్లలతో మాట్లాడారు ఎలా చదువుతున్నారు. ఉ పాధ్యాయులు పాఠాలు ఎలా చెప్పు చున్నారా అని ఆరా తీశారు. కొద్దిసేపు పిల్లలతో ముచ్చటించారు. కిరణజన్య సంయోగా క్రియ సైన్స్ పాటమును జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, విద్యార్థులకు స్వయంగా బోధించారు. విద్యార్థులు ఇష్టముగా చదువుకొని మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. స్కూలు ఆవరణ అంతా క్లీన్ ఓ గ్రీన్ గా ఉండాలని ఎక్కడ ఎటువంటి చెత్త లేకుండా ఆహ్లాదకరంగా ఉండేలా తీర్చిదిద్ది, ఫోటోలు తీసి రిపోర్ట్ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులను, సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంలో డిప్యూటీ డీఈవో ఎం.రమేష్, ఎంఈఓ-1 ఎన్.శ్రీనివాసరావు, ఎంఈఓ -2 వేంద్ర వెంకటేశ్వరరావు, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాము, తహసిల్దార్ రావి రాంబాబు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రజాప్రతినిధులతో సమీక్షించిన డి ఆర్ ఓ మొగిలి వెంకటేశ్వర్లు





భీమవరం జూన్ 28 (శ్రీ చక్ర )కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు అనుసరించి 2025 ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి చదలవాడ నాగరాణి ఆదేశాలు అనుసరించి శనివారం జిల్లా కలెక్టరేట్ డిఆర్ఓ ఛాంబర్ లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులతో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత సంవత్సర కాలంలో వాటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా కొత్త ఓటర్లను నమోదు చేయటం, ఓటర్ జాబితాలో సవరణ చేయడం వంటివి చేపట్టటం జరుగుతుందని రాజకీయ పార్టీలు సహకారం అందించాలని కోరారు. కొత్త ఓటర్లు నమోదు, ఓటర్ల జాబితాలో సవరణలు మార్పులు చేయుట, చనిపోయిన వారి పేర్లను శాశ్వతముగా తొలగించుట, ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్లను తొలగింపు, చిరునామా మార్పు తప్పులను సరిదిద్దడం వంటివి తమ దృష్టికి తీసుకురావాలని వివరించారు. అదేవిధంగా పోలింగ్ స్టేషన్ లో మౌలిక సదుపాయాలు, ఎలక్ట్రోరల రోల్స్ ప్యూరిఫికేషన్ విషయంలో అన్ని రాజకీయ పార్టీల సహకారం అందించాలని, ఎలక్షన్ సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న తెలపాలని కోరారు. ఈ సంవత్సర కాలంలో ఫారం-6 లో కొత్తగా దరఖాస్తు చేసుకున్న ఓటర్లు 6,873 గాను 478 దరఖాస్తులు రిజెక్ట్ చేయగా 6,187 ఆమోదించడం జరిగిందని, 208 పెండింగ్ లో ఉన్నవని అన్నారు. ఫారం 6 -ఏ లో ఎన్ ఆర్ ఐ లు ఇద్దరు దరఖాస్తు చేసుకోగా రెండు ఆమోదించడం జరిగిందన్నారు. ఓటర్లు లిస్టు నుండి తొలగింపు ఫారం 7 లో 1,191 దరఖాస్తులకు 909 రిజెక్ట్ చేయగా 10,108 ఆమోదించగా 174 పెండింగ్ ఉన్నాయని అన్నారు. ఓటర్లు మార్పులు చేర్పులకు సంబంధించి ఫారం-8లో 15,735 దరఖాస్తులుగాను 518 రిజెక్ట్ చేయగా 14,788 ఆమోదించగా 430 పెండింగ్ ఉన్నాయన్నారు. జిల్లాలో 18 -19 సంవత్సరములు మధ్య వయసుగల ఓటర్లు 19,974 మంది 20-29 సంవత్సరములు వయసుగల వారు 2,51,672 మంది 30-39 మధ్య వయసు గలవారు 3,70,354 మంది 40 - 49 మధ్య వయసుగల వారు 3,3,902 మంది 50-59 మధ్య వయసు గలవారు 2,47,260 మంది 60-69 మధ్య వయసుగల వారు 1,54,548 మంది 70-79 మధ్య వయసు గలవారు 70,769 మంది 80+ వయసు ఉన్నవారు 24659 మంది ఉన్నారన్నారు. వీరిలో పురుషులు 7,20,684 మంది, స్త్రీలు 7,50,377 మంది, థర్డ్ జెండర్స్ 77 మంది మొత్తం జిల్లాలో ఓటర్లు 14,71,138 గా ఉన్నారని డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు వివరించారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎలక్షన్ సూపర్డెంట్ మద్రాపు సన్యాసిరావు, ఐ ఎన్ సి ప్రతినిధి టి.వంశి శ్రీనివాసరెడ్డి, జనసేన పార్టీ ప్రతినిధి బి.జయశివ, బి ఎస్ పి పార్టీ ప్రతినిధి ఎం.రత్నరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనను విమర్శించే నైతిక హక్కు వైసీపీకు లేదు

**జగన్ కు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి రావాలి**
**హామీలు అమలు చెయ్యకే 11 సీట్లకు పరిమితం చేశారు**
**ఏ మొహం పెట్టుకొని ప్రజల్లోకి వెళతారు**
**జగన్ ఇంకా సీఎం అనే భ్రమలో ఉన్నారు**
**జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు కూడా తుంగలో తొక్కారు**
**విలువలతో కూడిన రాజకీయం అవసరం**
**వైసీపీపై మంత్రి వాసంశెట్టి సుభాష్ ఫైర్**

రామచంద్రపురం, జూన్ 28( శ్రీచక్ర)కూటమి ప్రభుత్వ పాలనను విమర్శించే నైతికత, స్థాయి వైసీపీకు లేదని, గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పినా వైసిపి వాళ్లు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ, ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మండిపడ్డారు. శనివారం రామచంద్రపురంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలన, అభివృద్ధి, సంక్షేమం చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు మదన పడుతూ వారి ఉనికిని కాపాడుకునేందుకు చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోను గుర్తు చేస్తూ (రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో) పేరుతో వైసీపీ నాయకులు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏడాది పాలనలోనే 90 శాతం ఎన్నికల హామీలు, ఎన్నికల్లో ఇవ్వని హామీలు సైతం, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం.. వైసీపీ నాయకులకు కనిపించుట లేదా.. అని ప్రశ్నించారు. మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామకాలు, పింఛన్ల పెంపు, మహిళలకు దీపం పథకం, మహిళల గౌరవం పెంచేలా తల్లికి వందనం అమలు చేశాం. ఆగస్టు 15 నుంచి మహిళల ఉ చిత బస్సు ప్రయాణం,త్వరలో అన్నదాత సుఖీభవ, పథకాలన్నీ అమలు చేస్తాం. దేశంలో అత్యధికంగా పింఛన్లు ఇస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉండటం కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే మా నాయకుడు సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నికల హామీల్లో లేని ఎంఎస్ ఎంఈ లు ద్వారా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటుచేసి నిరుద్యోగులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నాం. ఉద్యోగం కోసం కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే రీతిగా అవకాశాలు కల్పిస్తుమన్నారు. అలాగే పేదవారి ఆకలి తీర్చేందుకు పట్టణాలతో పాటు గ్రామాల్లో కూడా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. వైసీపీ హయాంలో 134 ఎన్నికల హామీలను తుంగలో తొక్కారని ఆక్షేపించారు. నా ఎస్సీ.. నా బీసీ. నా మైనారిటీలు.. అంటూ జగన్ వారి పథకాలన్నీ ఎత్తేసారని విమర్శించారు. ఆంధ్ర ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్టును గాలికి వదిలేశారు, రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు.. ఐదేళ్లలో ఒక నోటిఫికేషన్, జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా నిరుద్యోగుల ఉసురు తీసుకున్నారు. ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకుండా డమ్మీ కార్పొరేషన్లు పేరుకు ఏర్పాటు చేసి రాజకీయ నిరుద్యోగులకు ఉపాధి చేస్తే అది సంక్షేమమా అంటూ నిలదీశారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు సైతం తుంగలో తొక్కారు.. ఇదేనా మీరు చేసిన పాలన అంటూ ప్రశ్నించారు. దశలవారీగా మద్య నిషేధం అంటూ ప్రాణాంతక 'జె' బ్రాండ్లు ప్రవేశపెట్టి ఎంతోమంది ఊపిరి తీశారు. రాష్ట్రాన్ని ఆర్థిక దివాలా తీయించి 10 లక్షల కోట్ల అప్పుల భారం మా ప్రభుత్వం నెత్తిన పెట్టారు. పేదల బియ్యాన్ని కూడా పక్కదారి పట్టించి బియ్యం మాఫియా ద్వారా విదేశాలకు అమ్ముకున్నారు. గంజాయి, బెట్టింగ్ కు పాల్పడి చనిపోయిన వారిని పరామర్శలు చేస్తూ, విగ్రహాలు పెడుతూ సభ్య సమాజానికి ఏం నేర్పిస్తున్నారు అంటూ దుయ్యబట్టారు. రాష్ట్రానికి అత్యధిక టాక్స్ కట్టే జాకీ,కియా,అమర్ రాజా వంటి పెద్ద పరిశ్రమలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారు ఇదేనా మీరు చేసిన అభివృద్ధి అంటూ నిలదీశారు. పల్నాడు జిల్లా నల్లపాడులో జగన్ పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి చనిపోతే ఏమీ పట్టనట్టు వెళ్ళిపోయారు. ఇదేనా మీ మానవత్వం..విలువలు లేవు. ఈ కేసు కోర్టు పరిధిలో ఉన్నందున న్యాయస్థానాలను గౌరవిస్తూ నేను కామెంట్ చెయ్యను.. కానీ విలువలు ముఖ్యం. వైసిపి పార్టీ సీను అయిపోయింది. ఇకనైనా డైవర్షన్ పాలిటిక్స్ ఆపండి. ప్రజలు క్షమించరు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేస్తాం. ప్రపంచంలోనే మేటి అయిన రాజధానిని అమరావతిలో నిర్మించి భావితరాలకు, ప్రజలకు అంకితం ఇస్తాం. రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులు నిర్మాణం, నూతన పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగాన్ని రూపుమాపుతాం.. అభివృద్ధి మా ప్రధాన అజెండా.. వైసీపీ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అంటూ మంత్రి పేర్కొన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గేలా పి4 బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని ఆర్థిక సమానత్వం సాధించేలా కూటమి ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ వెల్లడించారు.



# అన్నా క్యాంటీన్లు సమర్ధవంతంగా పనిచేయాలి

## నాణ్యతా ప్రమాణాలుపై ఆరా
## వలస కూలీలకు అన్నా క్యాంటీన్లు ఆసరా
## ఆర్డీవో దేవరకొండ అఖిల








రామచంద్రపురం, జూన్ 28( శ్రీచక్ర) అందరి ఆకలి తీర్చే అక్షయ పాత్రగా పనిచేస్తున్న అన్నా క్యాంటీన్లు సమర్ధవం తంగా పనిచేయాలని ఆర్డిఓ దేవరకొండ అఖిల అన్నారు శనివారం స్థానిక అన్న క్యాంటీన్ ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నదానాన్ని మహా భాగ్యంగా భావించా లన్నారు కేవలం రూ 5 లకే ఉదయం అల్పాహారం మధ్యాహ్న భోజనం రాత్రి భోజనాలు ఏర్పాటు చేయడం ఆషామాషీ కాదని నాణ్యమైన భోజనం పరిశుభ్రమైన వాతావరణంలో పెట్టే విధంగా ఆర్టిజిఎస్, ఐ వి విఆర్ఎస్ లద్వారా లబ్ధిదారుల అభి ప్రాయాలను ప్రభుత్వం సేకరిస్తుందన్నారు. క్యాంటీన్లో మెనూ ప్రకారం సమయపాలన పాటిస్తూ నాణ్యత ప్రమాణాలతో తాజాగా భోజనాన్ని వడ్డించాలని ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. భోజన నాణ్యత, లబ్ధిదారులు అడిగి తెలుసుకోగా వారు భోజ న నాణ్యత పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించి దాతృత్వాన్ని చాటుకోవాలన్నారు . ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన అన్నా క్యాంటీన్లు నిరుపేదల ఆకలి తీర్చడంలో కీలకంగా మారాయన్నారు.విధ రంగాలలో జీవనోపాధి పొందుతున్న చివరి స్థాయి కార్మికులు అన్న క్యాంటీన్లను ఆశ్రయించి ఆకలి తీర్చు కుంటు న్నారనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదని ఆమె తెలిపారు. దిగువ స్థాయి రోజువారి చిరు వ్యాపారస్తుల పాలిట ఈ క్యాంటీన్లు ఒక వరంగా మారి ఆకలిని తీర్చడంలో కీలక భూమిక పోషిస్తు న్నాయన్నారు అన్ని వర్గాలకు చెందిన పేదలు, పూటగడవని నిరుపేదలు మాత్రమే కాదు మధ్య తరగతి వారు అన్న క్యాంటీన్లకు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు హోటళ్లకు వెళ్లే ఆర్థిక స్తోమత లేని వారు ఒక్కసారైనా అన్నా క్యాంటీన్లో తిందాం అనే ఆసక్తితో ఆటో డ్రైవర్లు, కూరగాయలు, పండ్ల వ్యాపారులు, ఇతర చిరు వ్యాపారులు. తాపీ కార్మి కులు, కార్పెంటర్లు, ప్లంబర్లు, పెయింటర్లు, నిరుద్యోగులు, వలస కూలీలకు క్యాంటీన్లు ఆసరాగా మారి ఆదరాభి మానాలను చూరగొనీటు న్నాయన్నారు విద్యార్థులు గదులు అద్దెకు తీసుకుని ఉంటున్న. వారంతా అన్న క్యాంటీన్లనే ఆశ్రయిస్తు న్నారన్నారు నిరుపేదల కడుపు నింపే అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడంతో పేదల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందన్నారు ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతావరణం పేదల కడుపునింపి పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిబద్ధతతో కార్యక్రమాన్ని పునరుద్ధ రించినట్లు తెలిపారు. మంచి ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతా వరణంలో పేదలు భోజనం చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.ఆర్డీవో వెంట తాసిల్దార్ బి. మృత్యుంజయరావు ఆ పలువురు పాల్గొన్నారు

## జిల్లా జూనియర్, యూత్ రెడ్ క్రాస్ గ్రూప్ లలో విద్యార్థులు సభ్యత్వం తీసుకొని సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యాలు కావాలి. ..
## జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం జూన్ 28 శ్రీ చక్ర.శనివారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పశ్చిమగోదావరి జిల్లా జూనియర్, యూత్ రెడ్ క్రాస్ గ్రూపు నిర్వహించే సేవ కార్యక్రమాలు మరియు సభ్యత్వ నమోదు పై జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, కళాశాలల ప్రిన్సిపాల్ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ఇంజనీరింగ్, డెంటల్ మరియు అన్ని విద్యాసంస్థలలో జూనియర్, యూత్ రెడ్ క్రాస్ గ్రూపులు ఏర్పాటు చేసి విద్యార్థిని, విద్యార్థులు అందరినీ సభ్యులుగా చేర్చి వారందరినీ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యులను చేయాలన్నారు. తద్వారా వారిలో సామాజిక స్పృహ కలిగి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటారన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తహసిల్దారులు, ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులు సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారన్నారు. సత్వరమే సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తిచేసి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సన్నద్ధత చేయాలన్నారు. జూనియర్,యూత్ రెడ్ క్రాస్ చేపట్టే సహాయ కార్యక్రమాల ద్వారా పశ్చిమగోదావరి జిల్లా, రాష్ట్రంలో ప్రథమంగా ఉండే విధంగా సంబంధిత అధికారులు, విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శివరామ బద్రిరాజు మాట్లాడుతూ రెడ్ క్రాస్ చేపట్టే కార్యక్రమాలను మండల విద్యాశాఖ అధికారులకు వివరించారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఫస్ట్ ఎయిడ్, సిపి ఆర్, ప్రకృతి వైపరీత్యాల సమయంలో చేపట్టే సహాయ కార్యక్రమాలపై శిక్షణ కార్యక్రమం చేపడతామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శివరామభద్రిరాజు,జిల్లాలోని అన్ని మండల విద్యాశాఖ అధికారులు, కళాశాలల, పాఠశాలల ప్రిన్సిపల్స్, హెడ్మాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో ఏరియా ఆసుపత్రి అకస్మిక తనిఖీ

## అదనపు ఒపి కౌంటర్ ప్రారంభించండి
## ఎన్టీఆర్ వైద్య సేవలుపై ఆరా- రికార్డులు తనిఖీ







రామచంద్రపురం ఆర్డీవో అఖిల.రామచంద్రపురం, జూన్ 28( శ్రీచక్ర)స్థానిక రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిని ఆర్డీవో దేవరకొండ అఖిల ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రి వైద్య సేవల పట్ల వైద్యుల ద్వారా ఆరా తీసి రోగులకు అందుతున్న వైద్య సేవలను స్వయంగా రోగులని అడిగి తెలుసుకున్నారు. బయటి నుంచి వచ్చే ఓపి రోగులకు ఓపి సరిపోవడం లేదని ఆమె దృష్టికి రావడంతో వెంటనే స్పందించిన ఆమె మరొక కౌంటర్ ప్రారంభించాలని ఆసుపత్రి సూపరింటెం డెంట్ ప్రవీణ్ ను ఆదేశించారు. అలాగే ఎన్టీఆర్ వైద్య సేవ సరలిని ఆమె నిశితంగా పరిశీలించి ఈ యొక్క వైద్య సేవ ద్వారా రోగులకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలతో పాటు



ఆహారం రవాణా సదుపాయాలు నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా కల్పించాలని ఈసంధర్భంగా ఆదేశించారు. ఎన్టీఆర్ వైద్య సేవ బిల్లులు చెల్లింపు ఔషధాలు సరఫరా, ఔషధాలను ఆసుపత్రి నుండి కాకుండా బయట నుండి కొనుగోలు చేస్తున్నారా? అనే కోణంలో రోగుల ద్వారా అడిగి తెలుసుకున్నారు . పవిత్రమైన వైద్య వృత్తి ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ రోగుల మన్ననలను చూరగోనాలని ఆమె ఈసంధర్భంగా వైద్యులకు సూచించారు. అలాగే ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించారు.అనంతరం ఆసుపత్రిలో వైద్యులను ఇక్కడ అందిస్తున్న సేవలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్ర మంలో తాసిల్దార్ బి. మృత్యుంజయరావు ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రవీణ్ , ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకమై కూటమి సంక్షేమం అభివృద్ధి వివరిద్దాం

## జూలై 2 నుంచి మై -టి డి పి యాప్ ద్వారా ప్రజాభిప్రాయాల సేకరణ
## పార్టీ శ్రేణులతో టిడిపి నేతలు మంత్రి తండ్రి సత్యం, గన్ని కృష్ణలు





రామచంద్రపురం, జూన్ 28( శ్రీచక్ర)కూటమి ఏడాది సుపరిపాలన తొలి అడుగు ప్రత్యేక సమావేశం శనివారం రామచంద్రపురం లయన్స్ క్లబ్ లో టిడిపి నేత మంత్రి తండ్రి సత్యం అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచనలతో ఆయన అధ్యక్షతన నూతనంగా ఎన్నికైన మండల, పట్టణ కమిటీ, క్లస్టర్లు, యూనిట్ ఇన్చార్జిలు , బూత్ ఇన్ఛార్జిలు, గ్రామ,వార్డు కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, కమిటీలను సభలో పరిచయం చేశారు.ఈ సందర్భంగా సభలో కమిటీలకు ఆమోదం తెలిపారు. అనంతరం సత్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఇచ్చిన హామీలన్నీ 90 శాతం నెరవేర్చామని, ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధిపై జూలై 2 నుంచి గ్రామ గ్రామాన, ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివృద్ధిని వివరించాలన్నారు. "మై టి డి పి " యాప్ ద్వారా ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయాలను తీసుకొని యాప్ లో పొందుపరచాలన్నారు. ఏడాదిలో చేసిన అభివృద్ధిని, భవిష్యత్తులో చేపట్టే సంక్షేమాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గుంతల రోడ్ల పూడ్చివేత, డీఎస్సీ నియామకాలు, దీపం పథకం, తల్లికి వందనం, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలు నెరవేరుస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు గన్ని కృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజారంజక పాలన సాగిస్తున్నారన్నారు. గత వైసిపి పాలనలో చేసిన అప్పులు, ఆర్థిక ఇబ్బందులు అధిగమించి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కూటమి పార్టీకి వెన్నుదన్నుల నిలిచిన ప్రజలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. జగన్ ఒక నియంతలా వ్యవహరిస్తూ రాష్ట్రాన్ని అతలాకుతలం చేశారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీలో పనిచేయడం ఒక అదృష్టంలా భావించి ముందుకు సాగాలన్నారు. రామచంద్రపురం ఎన్నికల పరిశీలకులు కాకినాడ రామారావు మాట్లాడుతూ రామచంద్రపురం నియోజవర్గ అభివృద్ధిలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రత్యేక చొరవ తీసుకుని, ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేశారన్నారు. నిబద్ధత కలిగిన నాయకుడిగా మంత్రి సుభాష్ ప్రభుత్వపరంగా కాకుండా, వ్యక్తిగతంగా జాబ్ మేళాలు, మహిళలకు ఉపాధి కల్పించే శిక్షణలు, నిరుపేదలకు ఆర్థిక సహాయం వంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు పింకే సాంబశివరావు, సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి, సిర్రా సురేష్, వనం వీరబ్రహ్మంతో పాటు, కాజులూరు కె. గంగవరం, రామచంద్రపురం మండలాల ఎన్నికల ఇన్చార్జిలు అద్దంకి శ్రీనివాస్, ముత్యాల వెంకటరావు, పంతాడి రాజు, కొప్పిశెట్టి మాధవరావు తదితరులు సుపరిపాలన తొలి అడుగు విజయంపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలి వచ్చారు.

# రూ. 20 లక్షల విలువైన 24 ఎర్రచందనం దుంగలు స్వాధీనంఒకరు అరెస్టు

## రవాణాకు ఉపయోగించిన కారు స్వాధీనంరంగంపేట వద్ద సంఘటన







తిరుపతి,జూన్28(శ్రీచక్ర):తిరుపతి జిల్లా రంగంపేట మార్గంలో అక్రమ రవాణా చేస్తున్న 24 ఎర్రచందనం దుంగలతో పాటు,వాటిని తరలిస్తున్న కారును స్వాధీనం చేసుకుని,ఒకరిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆర్ఎస్ఏఎస్టీఎఫ్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణతో టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ వీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిఎస్పీ జి.బాలిరెడ్డి మార్గానిర్దేశకత్వంలో ఆర్ ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ ఎస్ ఐ లింగాధర్ టీమ్ శుక్రవారం నుంచి భాకరాపేట సెక్షన్ నాగపట్ల బీటు పరిధిలో కూంబింగ్ చేపట్టారు.శనివారం తెల్లవారుజామున రంగంపేట - శ్రీనివాస మంగాపురం రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా వేగంగా వచ్చిన ఒక కారు పోలీసులను చూసి కారు ఆపి ఒక వ్యక్తి దిగి పారి పోతుండగా అతనిని చుట్టుముట్టి అరెస్టు చేశారు.అతనిని తమిళనాడుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు.కారులో 24ఎర్రచందనం దుంగలు ఉండగా వాటిని స్వాధీనం చేసుకున్నారు.వీటి విలువ రూ. 20 లక్షల విలువ ఉంటుందని అంచనా వేశారు.దుంగలు సహా అరెస్టు అయిన వ్యక్తిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు.డీఎస్పీ శ్రీనివాసరెడ్డి అతనిని విచారించగా,ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కాటమనేని భాస్కర్ కు స్థానచలనమేనా

విజయవాడ, జూన్ 28 ,ఏపీ సీఆర్డీఏ కమిషనర్‌కు స్థాన చలనం తప్పదని అధికార వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. నాలుగేళ్లలో అమరావతికి ఓ రూపునివ్వాలని భావిస్తున్న కూటమి ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సీఆర్డీఏ అధికారుల పనితీరు లేదని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఏపీ క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ- సీఆర్డీఏ బాధ్యతల్ని కాటమనేని భాస్కర్‌కు అప్పగించారు. కొద్ది నెలలకే మంత్రి నారాయణతో పొసగక పోవడంతో ఆయన్ని బదిలీ చేశారు. మంత్రి నారాయణ ఆదేశాలకు అనుగుణంగా పనిచేయక పోవడంతోనే కాటమనేని భాస్కర్‌ను సీఆర్డీఏ బాధ్యతల నుంచి తప్పించారనే ప్రచారం జరిగింది.కాటమనేని బదిలీ వ్యవహారంపై ముఖ్యమంత్రి స్థాయిలో అధికారులకు సర్ది చెప్పాల్సి వచ్చింది. కాటమనేని భాస్కర్ బదిలీ తర్వాత కన్నబాబుకు సీఆర్డీఏ కమిషనర్ పదవి దక్కింది.కమిషనర్ మారినా ఆ తర్వాత కూడా సీఆర్డీఏలో పాలనా వ్యవహారాల్లో ఎలాంటి మార్పు రాలేదనే అసంతృప్తి మంత్రి నారాయణలో ఉంది. ఈ క్రమంలో సీఆర్డీఏ సమీక్ష సమావేశాల్లో ముఖ్యమంత్రి అధికారులు, పురపాలక శాఖ మంత్రిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.రాజధాని పనుల్లో వేగం లేకపోవడం, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనులు ముందుకు సాగక పోవడం సీఆర్డీఏ సమీక్షల్లో ప్రస్తావనకు వచ్చింది. రాజధాని పనుల విషయంలో అలసత్వాన్ని సహించేది లేదని ముఖ్యమంత్రి హెచ్చరించినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో అధికారుల నుంచి తనకు సహకారం లభించడం లేదని మంత్రి నారాయణ వాపోతున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.సీఆర్డీఏలో పనులు మందకొడిగా సాగుతుండటంపై టీడీపీ స్ట్రాటజీ బృందం కొందరు అధికారుల్ని కీలక బాధ్యతల నుంచి తప్పించాలని సూచించినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం కీలక బాధ్యతల్లో ఉన్న కొందరు అధికారులు గతంలో వైసీపీ నేతలతో అంట కాగారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నలుగురు అధికారుల్ని సీఆర్డీఏ నుంచి తప్పించాలని టీడీపీ స్ట్రాటజీ బృందం సిఫార్సు చేసినా కమిషనర్ వాటిని పట్టించుకోలేదని తెలుస్తోంది.మరోవైపు సీఆర్డీఏలో కీలకమైన పనులు ఏడీసీ ఆధ్వర్యంలో జరుగుతుంటే, భూసేకరణ పనులు సీఆర్డీఏ ఆధ్వర్యంలో చేపడుతున్నారు. ఏడీసీకి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి లక్ష్మీ పార్థసారథి సారథ్యం వహిస్తున్నారు. ఏడీసీ ఏర్పాటైనప్పటి నుంచి ఆ స్థానంలో ఆమె ఉన్నారు. ఏడీసీకి రెగ్యులర్ ఐఏఎస్ అధికారి లేకపోవడంతో కింద స్థాయి సిబ్బంది ఆడింది ఆటగా సాగుతోంది. సీఎం సమక్షంలో జరిగే సమీక్షల్లో కింది స్థాయి అధికారులపై ఆధారపడాల్సి వస్తోందని అధికార వర్గాలు చెబుతున్నాయి.ఈ క్రమంలో ఏడీసీ, సీఆర్డీఏలలో ఎవరు ఏ పనిచేస్తున్నారనేది కనీసం ఆ శాఖ మంత్రికి కూడా తెలియదని, సమీక్షలో చివాట్లు మాత్రం మంత్రికి దక్కుతున్నాయని చెబుతున్నారు. ఏడీసీ-సీఆర్డీఏల మధ్య సమన్వయం లేక పోవడంతో ఎవరి దారి వారిదే అన్నట్టు ప్రస్తుతం వ్యవహారం సాగుతోంది.ఏడీసీ, సీఆర్డీఏ ఉద్యోగ నియామకాల్లో ఏమి జరుగుతుందో కూడా ఎవరికి తెలియడం లేదు. సీఆర్డీఏలో పరిమిత సంఖ్యలో శాశ్వత ఉద్యోగులు ఉండటంతో ఇతర శాఖల నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన వారితో పాటు కాంట్రాక్టు ఉద్యోగుల్ని నియమించుకున్నారు. ఈ క్రమంలో ఎవరికి నచ్చిన వారిని వారు ఉద్యోగాల్లో పెట్టేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.మరోవైపు సీఆర్డీఏలో కీలక బాధ్యతలు నిర్వర్తించే అధికారి తన స్థానం మారినపుడల్లా తనతో పాటు ఆరుగురు సిబ్బందిని వెంట తీసుకు వెళ్లడం రివాజుగా మారింది. డ్రైవర్, అటెండర్, సీసీ వంటి వారిని ఎక్కడకు వెళితే అక్కడకు బదిలీ చేయించుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి.




# ఓటమితో నిరాశ.. టెస్టు కెప్టెన్సీ వదిలేసిన స్టార్ క్రికెటర్



కొలంబో: బంగ్లాదేశ్ క్రికెటర్ నజ్ముల్ హుస్సేన్ శాంటో కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఇప్పటికే వన్డే, టి-20 కెప్టెన్సీ నుంచి తప్పుకున్న అతను తాజాగా టెస్ట్ కెప్టెన్సీ నుంచి కూడా వైదొలిగాడు. శ్రీలంకతో కొలంబో వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో బంగ్లాదేశ్ ఓటమి తర్వాత శాంటో ఈ నిర్ణయం తీసుకున్నాడు. బంగ్లా క్రికెట్ బోర్డుతో విబేధాల కారణంగా అతను ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. టి-20 కెప్టెన్సీ నుంచి తానే తప్పుకున్న శాంటో, వన్డే కెప్టెన్‌గా కొనసాగాలని భావించాడు. కానీ, బంగ్లా బోర్డు అతనికి షాక్ ఇచ్చింది. వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించింది. అతన స్థానంలో ఆల్ రౌండర్ మెహదీ హసన్‌ని కెప్టెన్‌గా నియమించింది.అయితే టెస్ట్ కెప్టెన్సీని జట్టు శ్రేయస్సు కోసమే వదిలేశానని అని శాంటో తెలిపాడు. “కొన్ని సంవత్సరాలుగా బంగ్లాదేశ్ క్రికెట్ డ్రెస్సింగ్ రూంలో భాగంగా ఉన్నాను. ముగ్గురు కెప్టెన్లు ఉండటం సరికాదు. కానీ, బోర్డు ఏం ఆలోచిస్తుందో నాకు తెలియదు. ఏదేమైనప్పటికీ.. వారి నిర్ణయానికే నేను మద్దతు ఇస్తాను” అని మ్యాచ్ అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో శాంటో అన్నాడు. ప్రస్తుతం బంగ్లాదేశ్ టి-20 కెప్టెన్‌గా లిట్టన్ దాస్, వన్డే కెప్టెన్‌గా మెహదీ హసన్ ఉన్నారు. ఇప్పుడు శాంటో తప్పుకోవడంతో అతని స్థానంలో టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు ఎవరికి అప్పగిస్తారనే విషయలో సర్వత్ర ఉత్కంఠ నెలకొంది.

# గంభీర్ కోచ్ పదవికి గండం ఎందుకో తెలుసా?




హైదరాబాద్: ఇంగ్లాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియాలో ఓటమి చెందిన విషయం తెలిసిందే. తొలి టెస్టులో టీమిండియా బ్యాట్స్‌మెన్లు ఐదుగురు సెంచరీలు చేశారు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 800 వరకు పరుగులు చేసినా కూడా ఓటమి చెందడపై విమర్శలు వస్తున్నాయి. జట్టులో ముగ్గురు క్రీడాకారులను మార్చడం అనేది జట్టుకు ఇబ్బందిగా మారిందని క్రికెట్ పండితులు వాపోతున్నారు. బ్యాట్స్‌మెన్లుగా సాయి సుదర్శన్, మరో బ్యాట్స్‌మన్ కరుణ్ నాయర్, ఆల్‌రౌండర్ శార్థూల్ టాకూర్ విఫలం కావడంతో పాటు జట్టుకు భారంగా మారరని విమర్శలు వస్తున్నాయి.రెండు ఇన్నింగ్స్ లలో ఎనిమిది క్యాచ్ లు వదిలేయడంతోనే ఓటమి కొని తెచ్చుకున్నామని, ఇప్పటికైన ఇంగ్లాండ్ వాతావరణంలో టీమిండియా ఆటగాళ్లకు క్యాచ్ లు పట్టేలా ప్రాక్టీస్ చేయించాలని, జస్ప్రీత్ బుమ్రాకు ఏ బౌలర్ నుంచి సహకారం లేకపోవడంతో టీమిండియా ఓటమిని చవిచూసిందని క్రికెట్ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. గంభీర్ టెస్టు మ్యాచ్ లకు కోచ్ గా పనికి రాడని, వన్డేలు, టి20లకు మాత్రమే గంభీర్ కోచ్ వ్యవహరించాలని క్రికెట్ అభిమానులు డిమాండ్ చేస్తున్నారు. రెండో టెస్టుకు అర్షదీప్ సింగ్, నితీశ్ కుమార్ రెడ్డి, కుల్ దీప్ యాదవ్ ను జట్టులోకి తీసుకోవాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. టీమిండియా హెడ్ కోచ్ గంభీర్ ఆధ్వర్యంలో చివరి తొమ్మిది టెస్టు మ్యాచ్‌లలో ఒకటి మాత్రమే గెలవడంతో ఆయన పదవికే గండం వచ్చిపడింది.ప్రస్తుతం గంభీర్‌పై తీవ్ర ఒత్తిడి ఉంది. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్ కోల్పోతే మాత్రం ఆయనను కోచ్ పదవి నుంచి తీసిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికే న్యూజిలాండ్, ఆస్ట్రేలియా మీద ఆరు మ్యాచ్‌లు, ఇంగ్లాండ్ మీద ఒక మ్యాచ్ భారత్ ఓడిపోయింది. ఈ సందర్భంగా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో ఇండియా ఓటమి చెందింతే మాత్రం గంభీర్‌ను కోచ్ పదవి నుంచి తొలగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చోప్రా పేర్కొన్నారు. టీమిండియా యజమాన్యం కోరినట్లు సెలక్టర్లు ఆటగాళ్లను ఎంపిక చేశారని, గంభీర్ ఇష్టాను ప్రకారం ఆటగాళ్లను జట్టులోకి తీసుకున్నారని, ఫలితాలు రాకుంటే మాత్రం ఆయనకు ఇబ్బంది తప్పకపోవచ్చని హెచ్చరించారు.

# జస్ప్రీత్ బుమ్రా లేకుండా టీమిండియా గెలుస్తుందా..?



ఇంగ్లండ్ పర్యటనను ఓటమితో ప్రారంభించిన టీమిండియా.. మరో ఆసక్తికర పోరుకు సిద్ధమవుతోంది. బుధవారం నుంచి బర్మింగ్‌హామ్ వేదికగా ప్రారంభం కానున్న రెండో టెస్ట్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. అయితే ఈ మ్యాచ్‌కు టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా దూరం కానున్నాడనే వార్తలు అభిమానులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ సిరీస్ ప్రారంభానికి ముందే భారత్ బౌలింగ్ ఆశలన్నీ జస్ప్రీత్ బుమ్రా మీదనే నిలిచాయి.అందుకు తగ్గట్లుగానే తొలి ఇన్నింగ్స్‌లో అతను అదరగొట్టాడు. కానీ రెండో ఇన్నింగ్స్‌లో అంచనాలను అందుకోలేకపోయాడు. దాంతో తొలి టెస్ట్‌లో టీమిండియాకు ఓటమి తప్పలేదు. టెస్ట్ ఫార్మాట్‌లో టీమిండియా పూర్తిగా జస్ప్రీత్ బుమ్రాపైనే ఆధారపడుతోంది. మహమ్మద్ షమీ ఫిట్‌నెస్ సమస్యలతో జట్టుకు దూరమవడంతో భారత బౌలింగ్ విభాగం బలహీనంగా మారింది.ఇంగ్లండ్ పర్యటన ప్రారంభానికి ముందే బుమ్రా మూడు టెస్ట్‌లు మాత్రమే ఆడుతాడని టీమిండియా మేనేజ్‌మెంట్ స్పష్టం చేసింది. ఆస్ట్రేలియా పర్యటనలో వరుసగా మ్యాచ్‌లు ఆడి గాయపడటంతో అతడి వర్క్‌లోడ్‌ను జాగ్రత్తగా పరిశీలిస్తోంది. ఈ క్రమంలోనే తొలి టెస్ట్ ఆడిన బుమ్రాకు రెండో టెస్ట్ నుంచి విశ్రాంతి ఇస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. శుక్రవారం ప్రాక్టీస్ సెషన్‌లో కూడా బుమ్రా పాల్గొనకపోవడాన్ని బట్టి అతను రెండో టెస్ట్‌కు దూరం కావడం ఖాయం కావచ్చు. మూడో మ్యాచ్‌కు బుమ్రా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.బుమ్రా స్థానంలో రెండో టెస్ట్ ఆడేది ఎవరా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. అర్ష్‌దీప్ సింగ్, ఆకాశ్ దీప్‌ల రూపంలో ప్రత్యామ్నాయాలున్నాయి. ఆకాశ్ ఇప్పటికే 7 టెస్ట్‌లు ఆడి 35 సగటుతో 15 వికెట్లే తీసాడు. అర్ష్‌దీప్ సింగ్ మాత్రం ఇంకా టెస్ట్‌ల్లోకి అరంగేట్రం చేయలేదు. అయితే లెఫ్టార్మ్ పేసర్ అయిన అర్ష్‌దీప్ సింగ్‌కే ఆడే అవకాశాలు ఉన్నాయి. అనుభవానికి ఓటు వేస్తే మాత్రం ఆకాశ్ దీప్ తుది జట్టులోకి వస్తాడు. ఇంగ్లండ్ స్వింగ్ కండిషన్స్.. అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌కు సరిగ్గా సరిపోతుంది. అయితే తొలి టెస్ట్‌లో విఫలమైన ప్రసిధ్ కృష్ణ, శార్దూల్ ఠాకూర్‌లపై వేటు వేసే అవకాశం ఉంది. ఈ ఇద్దరి స్థానాల్లో ఆకాశ్ దీప్, నితీష్ కుమార్‌రెడ్డిలు తుది జట్టులోకి వచ్చే ఛాన్స్ ఉంది. నెట్స్‌లో అర్ష్‌దీప్ సింగ్ సాధన చేస్తుండటంతో అతను ఆడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### నిప్పులు చెరిగిన హాజెల్‌వుడ్.. ఆసీస్ ఘన విజయం!

వెస్టిండీస్ పర్యటనను ఆస్ట్రేలియా విజయంతో ప్రారంభించింది. బ్రిడ్జ్‌టౌన్ వేదికగా శుక్రవారం ముగిసిన తొలి టెస్ట్‌లో ఆస్ట్రేలియా 159 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆసీస్ నిర్దేశించిన 301 పరుగుల లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ 141 పరుగులకే ఆలౌటైంది. షమార్ జోసెఫ్ టాప్ స్కోరర్‌గా నిలవగా.. జస్టిన్ గ్రీవ్స్(38), జాన్ క్యాంప్‌బెల్(23), కీసే కార్టీ(20) మాత్రమే డబుల్ డిజిట్ స్కోర్ చేశారు.మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లలో జోష్ హాజెల్ వుడ్(5/43) ఐదు వికెట్లతో విండీస్ పతనాన్ని శాసించాడు. నాథన్ లయన్ రెండు వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్, ప్యాట్ కమిన్స్ చెరో వికెట్ తీసారు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులకే ఆలౌటైంది. అనంతరం వెస్టిండీస్ 190 పరుగులు చేసింది. 10 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్.. రెండో ఇన్నింగ్స్‌లో 310 పరుగులు చేసింది.ట్రావిస్ హెడ్(61), బ్యూ వెబ్‌స్టర్(63), అలెక్స్ క్యారీ(65) హాఫ్ సెంచరీలతో రాణించారు.

# డబ్ల్యూటీసి చరిత్రలో ఒకేఒక్కడు.. ట్రావిస్ హెడ్ నయా రికార్డు




బార్బడోస్: వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27లో భాగంగా బార్బడోస్ వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో కాస్త తడబడిన ఆస్ట్రేలియా జట్టు రెండో ఇన్నింగ్స్‌లో అద్భుత ప్రదర్శన చేసింది. విండీస్‌ని చిత్తు చేసి 159 పరుగుల భారీ తేడాతో ఈ మ్యాచ్‌ని కైవసం చేసుకుంది. అయితే ఈ మ్యాచ్‌లో ఆసీస్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ ( అరుదైన రికార్డును తన సొంతం చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో హెడ్ 59, 61 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.దీంతో మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అందుకున్న హెడ్ డబ్ల్యూటిసి చరిత్రలో 10 సార్లు ఈ అవార్డును సొంతం చేసుకున్న ఏకైక ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. కేవలం 50 మ్యాచుల్లోనే ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. డబ్ల్యూటిసి ఆరంభం నుంచి నిలకడగా రాణిస్తున్న హెడ్ మొత్తం 50 మ్యాచుల్లో 3,233 పరుగులు చేశాడు. ఇక డబ్ల్యూటిసిలో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు అందుకున్న ఆటగాళ్ల జాబితాలో హెడ్ తర్వాత ఇంగ్లండ్ ఆటగాళ్లు బెన్ స్టోక్స్, జో రూట్ ఉన్నారు. వీరిద్దరు చెరి ఐదు సార్లు ఈ అవార్డును అందుకున్నారు. ఆ తర్వాతి స్థానంలోనూ ఇంగ్లండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ఉన్నాడు. అతను నాలుగు సార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

# సచిన్ బ్యాటింగ్ వీడియోలతో స్ఫూర్తి పొందాను.. పునరాగమనంపై షఫాలీ..!




భారత మహిళల జట్టు ఓపెనర్ షఫాలీ వర్మ ఇంగ్లండ్ పర్యటతో పునరాగమనం చేస్తోంది. ఏడాది క్రితం ఫామ్ లేమితో జట్టులో చోటు కోల్పోయిన షఫాలీ.. దేశవాళీలో, మహిళల ప్రీమియర్ లీగ్ (చిఖఒ)లో సత్తా చాటి మళ్లీ సెలెక్టర్ల దృష్టిలో పడింది. శనివారంతో ప్రారంభం కానున్న ఐదు టీ20ల సిరీస్ షఫాలీకి నిజంగా పరీక్షే. దాంతో.. ప్రశాంతంగా ఉంటూ తనదైన శైలిలో చెలరేగాలనే పట్టుదలతో ఉందీ ఓపెనర్. టీమ్‌కు దూరమైనప్పుడు ఎంతో బాధపడ్డానని, దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్ బ్యాటింగ్ వీడియోలు చూసి స్ఫూర్తి పొందనని చెబుతోంది డాషింగ్ ఓపెనర్. ‘మొదట్లో నేను ప్రతి బంతికి ఫోర్, సిక్స్ కొట్టాలని అనుకునేదాన్ని. కానీ, అది చాలా తప్పని తెలుసుకున్నా. మంచి బంతులను వదిలేయాలని గ్రహించాను. టెస్టుల్లో సచిన్ టెండూల్కర్ బ్యాటింగ్ వీడియోలు చూసి చాలా స్ఫూర్తి పొందాను. మాస్టర్ బ్లాస్టర్ బ్యాటింగ్ చూస్తుంటే నాకు చిన్నప్పటి రోజులు గుర్తుకు వచ్చాయి. క్రికెట్ మ్యాచ్ ఉంటే నేను సచిన్ ఔటయ్యేంతవరకూ టీవీ ముందు నుంచి కదలకపోయేదాన్ని. సచిన్ ఆడిన ఒక్క మ్యాచ్ కూడా మిస్ కాకుండా చూశాను. ఈ క్రమంలోనే మంచి బంతుల్ని గౌరవించాలనే విషయం నాకు బోధపడింది’ అని బీసీసీఐ వీడియోలో షఫాలీ వెల్లడించింది.విధ్వసంక ఇన్నింగ్స్‌లతో అలరించే షఫాలీ వర్మ వన్డే, టీ20ల్లో టీమిండియా ఓపెనర్‌గా స్థిరపడిపోయింది. స్మృతి మందానతో కలిసి ఇన్నింగ్స్ ఆరంభిస్తూ.. తన మార్క్ షాట్లతో విరుచుకుపడుతూ జట్టుకు శుభారంభాలు ఇచ్చింది. అయితే.. నిరుడు పేలవ ఫామ్‌తో నిరాశపరిచింది. దాంతో, నవంబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌కు ముందే తనపై వేటు పడింది. టీమ్ నుంచి దూరమయ్యాక షఫాలీ తన పొరపాట్లను సరిదిద్దుకోవడం దృష్టి సారించింది.అదే సమయంలో వాళ్ల నాన్నకు గుండెపోటుకు రావడంతో షఫాలీ మానసికంగా వేదనకు గురైంది. తండ్రి కోలుకున్నాక ఆటపై, ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెట్టింది షఫాలీ. ఆ తర్వాత జరిగిన దేశవాళీలో, మహిళల ప్రీమియర్ లీగ్ మూడో సీజన్‌లో పరుగుల వరద పారించింది. నిరుడు టీ20 వరల్డ్ కప్‌లో ఆడిన షఫాలీ.. ఇంగ్లండ్ పర్యటనలో రాణించి ఓపెనర్‌గా తన స్థానాన్ని పదిలం చేసుకోవాలని భావిస్తోంది.

# లంకపై ఇన్నింగ్స్ ఓటమి.. బంగ్లాదేశ్ కెప్టెన్‌గా వైదొలిగిన శాంటో




బంగ్లాదేశ్ కెప్టెన్ నజ్మల్ హుసేన్ శాంటో షాకింగ్ నిర్ణయం తీసుకున్నాడు. శ్రీలంకతో జరిగిన కొలంబో టెస్టులో భారీ ఓటమి అనంతరం సారథిగా వైదొలుగుతున్నానని చెప్పాడు. ఇన్నింగ్స్ 78 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. దాంతో.. నేను ఒక ప్రకటన చేయాలనుకుంటున్నా అని మ్యాచ్ తర్వాత మీడియా సమావేశంలో అందరిలో ఆసక్తి రేపాడు.‘బంగ్లాదేశ్ టెస్టు కెప్టెన్సీకి నేను రాజీనామా చేస్తున్నా. సుదీర్ఘ ఫార్మాట్‌లో సారథిగా కొనసాగాలని అనుకోవడం లేదు. ఈ సందర్భంగా మీ అందరికీ ఒక విషయాన్ని స్పష్టం చేయాలనుకుంటున్నా. ఇది నా వ్యక్తిగత విషయం కాదు. జట్టు మొత్తానికి ఉపయోగడపాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నా. నేను కెప్టెన్‌గా వైదొలగడంతో కొత్త నాయకత్వంలో టీమ్ మరింత మెరుగ్గా రాణిస్తుందని ఆశిస్తున్నా’ అని శాంటో వెల్లడించాడు.అంతేకాదు బంగ్లాదేశ్‌కు మూడు ఫార్మట్లలో ముగ్గురు కెప్టెన్లు అవసరం లేదని శాంటో అభిప్రాయపడ్డాడు. అందుకే అతడు టెస్టు సారథి బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. ఇప్పటికే శాంటో టీ20 కెప్టెన్సీకి గుడ్ బై చెప్పాడు. దాంతో, ఈమధ్యే బోర్డు వన్డే కెప్టెన్‌గా మెహిదీ హసన్ మిరాజ్‌ను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. గత రెండు మూడేళ్లుగా నాకు డ్రెస్సింగ్ రూమ్‌లో గడిపే అవకాశం లభించింది.అయితే.. మూడు ఫార్మట్లకు ముగ్గురు సారథులు అవసరం లేదని నా అభిప్రాయం. ఇది పూర్తిగా నా వ్యక్తిగత నిర్ణయం. ఈ విషయంలో బోర్డు నాతో ఏకీభవిస్తుందని నమ్ముతున్నా అని శాంటో తెలిపాడు. 2023 నవంబర్‌లో అతడు బంగ్లా టెస్టు సారథిగా పగ్గాలు చేపట్టాడు. శాంటో నేతృత్వంలో బంగ్లా 14 టెస్టులు ఆడింది. వీటిలో నాలుగు మ్యాచుల్లో విజయం సాధించింది. ఇందులో పాకిస్థాన్‌పై నిరుడు ఆగస్టులో చిరస్మరణీయ విక్టరీ కూడా ఉంది.

# విండీస్‌ను కూల్చిన హేజిల్‌వుడ్.. తొలి టెస్టులో ఆసీస్ విక్టరీ

బ్రిడ్జ్‌టౌన్: వెస్టిండీస్‌తో జరుగుతున్నతొలి టెస్టులో 159 రన్స్ తేడాతో విజయం సాధించిన ఆస్ట్రేలియా సిరీస్‌లో 1-0 ఆధిక్యాన్ని సాధించింది. కెన్‌సింగ్టన్ ఓవల్‌లో జరిగిన టెస్టు కేవలం మూడు రోజుల్లోనే ముగిసింది. రెండో ఇన్నింగ్స్‌లో 301 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన విండీస్ కేవలం 141 రన్స్‌కే ఆలౌటైంది. ఆసీస్ స్పీడ్ బౌలర్ హేజిల్ వుడ్ రెండో ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. వెస్టిండీస్ కేవలం 33.4 ఓవర్లు మాత్రమే ఆడగలిగింది. వాస్తవానికి మూడో రోజు ఆట సమయం ముగిసినా.. మ్యాచ్ రిజల్ట్ వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో గంటా 13 నిమిషాలు అదనంగా ఆడించారు. ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో ట్రావిస్ హెడ్, వెబ్‌స్టర్, అలెక్స్ క్యారీలు కీలక ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నారు. ముగ్గురూ హాఫ్ సెంచరీలు చేసి ఔటయ్యారు.



# నిగనిగలాడే మెరిసే చర్మం కోసం సింపుల్ కె-బ్యూటీ టిప్స్!!



కొరియన్లు తమ సౌందర్యాన్ని ఇనుమడింప చేసుకోవడానికి ప్రత్యేకమైన దృష్టి పెడతారు. కొరియన్లు ఎప్పుడు గ్లాసులా మెరిసే నిగారింపు ఉన్న చర్మం కోసం తెగ తాపత్రయ పడతారు. ఈ క్రమంలో వారు న్యాచురల్ ప్రొడక్ట్స్ తోనే రకరకాల సౌందర్య ఉత్పత్తులను తయారు చేసుకుని వినియోగిస్తారు. ఇక ఈ క్రమంలో కొరియా దేశాలలో మాత్రమే కాకుండా కె బ్యూటీ ఇప్పుడు అమ్మాయిలలో బాగా ట్రెండ్ అవుతుంది. ఈ రోజుల్లో చాలావరకు అమ్మాయిలు కొరియన్ల తరహాలో అందంగా కనిపించాలని తన ముఖం మెరిసిపోవాలని కోరుకుంటారు. ఈ క్రమంలో మనం ఈరోజు కొరియన్ల అందం యొక్క కొన్ని ముఖ్యమైన దినచర్యలను గురించి తెలుసుకుందాం. సహజంగా గ్లో పొందటం కోసం కొరియన్లు బీట్ రూట్ దుంపలను ఉపయోగిస్తారు. బీట్ రూట్ దుంపల రసం ఎలాంటి హాని లేకుండా చర్మం మెరుపును సొంతం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. గులాబీ ఆకులను గ్రైండ్ చేసి రాసుకుంటే ముఖం తేమగా ఉంటుంది. ఇది ముఖానికి గులాబీ రంగుని ఇస్తుంది. ఇక ముఖంపై రోజు వాటర్ ను స్ప్రే చేసుకుంటే కూడా ఇది చర్మాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుతుంది. అంతే కాదు ముఖంపై, బుగ్గల పైన తేనే రాసుకుంటే కూడా ముఖం స్మూత్ గా మెరుస్తూ కనిపిస్తుంది. పచ్చి పాలలో తేనెను కలిపి ముఖానికి రాసుకుంటే ఇది మీ చర్మాన్ని బంగారంలా మెరిసేలా చేస్తుంది. అంతేకాదు పంచదార, కొబ్బరి నూనె, కాఫీ పొడితో కలిపి ముఖానికి పట్టించి కాసేపు అలాగే ఉంచి చల్లని నీళ్లతో ముఖాన్ని కడుక్కుంటే కూడా ముఖం నిగారింపును సొంతం చేసుకుంటుంది. యితే ఈ వ్యాధుల డేంజర్ బెల్స్ కావొచ్చు! కొరియన్లు చర్మాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకోవడమే వారి బ్యూటీ ఒక సీక్రెట్. పొరబాటున కూడా వారు చర్మాన్ని డీ హైడ్రేట్ కానివ్వరు. అందుకే వారు గ్లాస్ లాంటి మెరుపును సొంతం చేసుకుంటారు. మనం కూడా పైన తెలిపిన సహజ పద్ధతుల ద్వారా చర్మాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకుంటే మంచిది. అది మన చర్మాన్ని గ్లాసులా తళుక్కున మెరిసేలా చేస్తుంది.

# జుట్టు ఎక్కువగా ఊడిపోతుంటే ఇలా చేయండి!



శీతాకాలం వచ్చిందంటే చాలు అనేక అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి. చర్మానికి సంబంధించిన సమస్యలే కాకుండా జుట్టు సమస్యలు కూడా వస్తుంటాయి. గాలిలో తేమ పెరగడంవల్ల జుట్టు పొడిబారడమే కాకుండా చిట్లి పోతుంటుంది. అయితే కొన్ని చిట్కాలు పాటించడంవల్ల జుట్టు రాలే సమస్య నుంచి బయటపడవచ్చని నిపుణులు చెబుతున్నారు. వాటిగురించి తెలుసుకుందాం. హెయిర్ మాస్క్ మంచిది. మందారపువ్వు, వేప, ఉసిరి వంటి ఆయుర్వేద మూలికలతో వీటిని తయారు చేసుకోవాలి. దీన్ని తలకు పట్టిస్తే జుట్టుకు బలం. కొబ్బరినూనెలో పొడి మూలికలను కలిపి హెయిర్ మాస్క్ వేసుకుంటే జుట్టు రాలిపోవడం తగ్గుతుంది. రాసుకునే నూనెను కూడా బాగా వేడిచేసి దాంతో మర్దనా చేసుకోవడం మంచిది. జుట్టు కుదుళ్లలో రక్త ప్రసరణ జరిగి జుట్టు ఊడిపోకుండా, చిట్లిపోకుండా చూస్తుంది. ఒత్తుగా, నల్లగా పెరుగుతుంది. శీతాకాలం శరీరం, జుట్టు రెండింటినీ ప్రభావితం చేస్తుంది. కచ్చితంగా రోజుమొత్తం మంచినీరు ఎక్కువగా తీసుకుంటుండాలి. దీనివల్ల శరీరం డీహైడ్రేట్ కాకుండా ఉంటుంది. జుట్టు కుదుళ్లు పొడిబారకుండా ఉండాలంటే తగినంత నీరు తాగడం ఎంతో ప్రధానం. నీరు ఎక్కువగా తీసుకోవడంవల్ల శరీరం హైడ్రేట్ అయి రక్తప్రసరణ బాగా జరుగుతుంది. దీనివల్ల జుట్టు డ్రై అవకుండా ఉండటంతోపాటు శరీరం కూడా పగలదు. మంచి ఆహారాన్ని తీసుకుంటుండాలి. మినరల్స్, విటమిన్స్, ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి. దీనివల్ల జుట్టుకు మంచి పోషణ అందుతుంది. ఆహారంలో ఆకు కూరలు, పండ్లు, కూరగాయలు, గింజలు ఉండాలి. వీటిని క్రమంలో తప్పకుండ తీసుకోవడం వల్ల శరీరం ఎంతో ఆరోగ్యవంతంగా తయారవుతుంది. దీనివల్ల ఎటువంటి వ్యాధులు శరీరం దరిదాపుల్లోకి కూడా రావు.

# కృష్ణం వందే..మధుర ఫలం

ఫైబర్, విటమిన్స్, యాంటీఆక్సిడెంట్స్ గని ప్యాషన్ ఫ్రూట్ (కృష్ణఫలం). దీనివల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఎక్కువ. లోపల గింజలు కూడా ఎక్కువే. కృష్ణ ఫలాలు ఊదా, పసుపు రంగుల్లో లభిస్తాయి. ఈ పండు ప్రయోజనాలు..ఫినాల్స్ ఆక్సిడేటివ్ స్ట్రెస్‌కు వ్యతిరేకంగా పోరాడతాయి. దీర్ఘకాలిక రోగాల ముప్పునుతగ్గిస్తాయి. కృష్ణఫలం తక్కువ ?గ్లెసిమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటుంది. అంటే, వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగవన్నమాట. డయాబెటిస్ రోగులు కూడా తినొచ్చు. ఫైబర్ ఎక్కువ. దీంతో ఎక్కువసేపు కడుపు నిండినట్టు ఉంటుంది. పైగా మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. కృష్ణఫలాల్లోని యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్-సి, ఇతర మూలకాల కారణంగా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.


# బీట్ రూట్ జ్యూస్ తాగండి.. అది తగ్గుతుంది



బీట్ అంటే బెంగాలీలకు వెజిటబుల్ చాప్. ఈ దుంప రసం శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. బాగా ఒత్తిడిగా ఉన్నప్పుడు మందు, వ్యాయామం, సాల్ట్ షేకర్ తో పాటు ఓ గ్లాసు బీట్ రూట్ జ్యూస్ తాగమని వైద్యులు చెబుతుంటారు. గ్లాసు రసం పోషకాహారాన్ని అందిస్తుంది. అంతేకాదు.. శక్తిని పెంచి వాపును తగ్గిస్తుంది. ఇస్కీమిక్ గుండె జబ్బులు, క్యాన్సర్‌ను కూడా నిరోధిస్తుంది. విటమిన్ బి6, విటమిన్ సి, కాల్షియం, ఐరన్, ఫైబర్, మాంగనీస్, పొటాషియం, కొన్ని ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిలో ఫైబర్ ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరిచే పదార్థాలలో బీట్ రూట్ కూడా ఒకటి. మలబద్ధకం నుండి ఉపశమనానికి తోడ్పడతాయి. వివిధ కడుపు సమస్యలను తగ్గించే గుణం కూడా ఉంది. దీర్ఘకాలం నుంచి ఆర్థరైటిస్ సమస్యలతో బాధపడే వారికి బీట్‌రూట్ ఎంతో ప్రయోజనకరమైంది. 33 శాతం కీళ్లనొప్పుల సమస్యలు బీట్ రూట్ ను కొరకడం ద్వారా పరిష్కారమవుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇతర కూరగాయలతో పాటు దీన్ని కూడా సమానంగా ఉంచితే ఎంతో ప్రయోజనం ఉంది. వీటిని తినడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్లను నివారించవచ్చు. బీట్ రూట్ లోని వర్ణద్రవ్యం శరీరంలో క్యాన్సర్ కారక కణాల పెరుగుదలను నిరోధిస్తుంది. అధిక రక్తపోటు గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. బీట్ రూట్ తినే అలవాటు ఉంటే ఆ ప్రమాదం తగ్గుతుంది. వీటిల్లో ఉండే నైట్రేట్లు రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. అదే సమయంలో గుండె జబ్బుల ప్రమాదం కూడా తక్కువగా ఉంటుంది.

# అద్భుతం.. క్షణాల్లో షుగరు తగ్గిపోతుంది

మధుమేహం అనేది దాదాపుగా అంటువ్యాధి స్థాయికి చేరుకుంది. ప్రపంచవ్యాప్తంగా 42 కోట్ల మందికి పైగా ప్రజలు షుగరు వ్యాధితో బాధపడుతున్నారు. భారతదేశంలో డయాబెటిక్ రోగుల సంఖ్య 10 కోట్లకు పైగా ఉంది. దీనికి చికిత్స లేదు. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చు కానీ, దీనికి మందులు ఒకటేకాదు.. ఆహారం, జీవనశైలిలో మార్పులు కూడా చేసుకోవాలి.




ఉల్లిపాయ మధుమేహం వంటి తీవ్రమైన వ్యాధుల నుండి చాలా వరకు విముక్తి ప్రసాదిస్తుందని ఒక సర్వేలో తేలింది. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో ఉల్లిపాయ సారం అద్భుత ప్రభావాన్ని చూపుతుందని బ్రిటిష్ వెబ్‌సైట్ ఎక్స్‌ప్రెస్ వెల్లడించింది. మధుమేహాన్ని నియంత్రించడానికి మనకు అందుబాటులో ఉన్న చౌకైన మార్గం ఉల్లిపాయ రసం. ఉల్లిపాయ రసం రక్తంలో చక్కెరను 50% తగ్గిస్తుంది. ఈ అధ్యయనం ప్రకారం ఉల్లిపాయ సారం మధుమేహంలో ఔషధాల వలె ప్రభావవంతంగా ఉంటుంది. ఎలుకలపై దీన్ని ప్రయోగించి చూడగా ఆశ్చర్యకరమైన ఫలితాలు వచ్చాయి. అమెరికాలో సైన్స్‌పై జరిగిన వార్షిక సదస్సులో శాస్త్రవేత్తలు ఈ పరిశోధనను సమర్పించారు. ఉల్లిపాయ రసం ఇచ్చిన ఎలుకలకు కూడా కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉన్నాయి. ఎటువంటి సమస్యలు ఎదురవలేదు. మధుమేహం వంటి అనేక సమస్యల నుంచి బయటపడటమే కాకుండా కొలెస్ట్రాల్‌ను దూరం చేయడంలో ఉల్లిపాయ ఎంతగానో సహకరిస్తుందని తేలింది. మధుమేహాన్ని నియంత్రించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమం తప్పకుండా వ్యాయామం, పర్యవేక్షణ, బరువు నియంత్రణ, సమతుల్య ఆహారం చాలా ముఖ్యం అని నిపుణులు చెబుతున్నారు.

# రెడీ టు వేర్.. స్కేర్

ట్రెండ్‌తో కలిసి సాగాలి. గుంపులో మాత్రం కలిసిపోకూడదు. అలా మనల్ని



మనం నలుగురిలో విభిన్నంగా చూపించుకోవాలంటే స్టేట్‌మెంట్ నగలకు మించిన మార్గం లేదు. అందులోనూ వైవిధ్యం కనబరిచేలా వస్తున్నవే స్కేర్ ఇయర్ రింగ్స్. నాలుగు పలకల చెవిపోగులు.. నాలుగందాల ప్రత్యేకం మరి! చెవిపోగులు రోజూ పెట్టుకునేవే. కానీ పార్టీలసమయంలో కాస్త ప్రత్యేకంగా ఉండేవాటినే ఇష్టపడతాం. అలా అని, ప్రతిసారీ భారీ నగల్ని ఎంచుకోలేం. అలాంటి సందర్భాల్లో ఇటు ప్రత్యేకంగా, అటు సింపుల్‌గా కనిపించేందుకు పనికొస్తాయి నాలుగు పలకల చెవిపోగులు. చుట్టూ నాలుగు కడ్డీలతో.. మధ్యలో ఖాళీగా కనిపించడం వీటి ప్రత్యేకత. నలుచదరానికి కిందివైపు మువ్వలు వేలాడేవీ, పూసలు జోడించినవీ, చుట్టూ రాళ్లు పొదిగినవీ వస్తున్నాయి. చెవి దుద్దు ఉండి కిందకి చదరం వేలాడేలా, హూప్స్ తరహావి, హ్యాంగింగ్ లాంటివి సైతం ఇందులో ఉంటున్నాయి.

చతురస్రమేనా..

దీర్ఘచతురస్రమూ ఈ తరహా చెవి పోగుల్లో తళుక్కుమంటున్నది. బంగారంలో వజ్రాలు పొదిగినవి, వెండితో చేసినవి, ఫ్యాన్సీ మాడల్స్ కూడా కనువిందు చేస్తున్నాయి. చుడీదార్ మీదకి కూడా బాగున్నా.. జీన్స్, మినీ ఫ్రాక్‌లకైతే ప్రత్యేకమైన లుక్ ఇస్తాయి. నైట్ పార్టీ కోసమైతే ఈ తరహాలో వస్తున్న ఓవర్‌సైజ్డ్ ఇయర్ రింగ్స్ పర్‌ఫెక్ట్ మ్యాచింగ్. పార్టీ ఏదైనా సమ్‌థింగ్ స్పెషల్ కావాలనుకుంటే మాత్రం వీటిని ఎంచుకోవచ్చు. మొత్తానికి ఇలా, లెక్కల్లో కనిపించే చతురస్రం ఫ్యాషన్‌కి కొత్త ఫార్ములా అవుతున్నది!

# లగ్జరీ పర్సుల వెనుక ఇంత కథ ఉందా!


అమెరికాకు చెందిన మిషెలా పనెరో అభిరుచి ఉన్న డిజైనర్. న్యూయార్క్‌లోని ఓ కార్పొరేట్ సంస్థలో ఆకర్షణీయమైన కెరీర్ నిర్మించుకున్నారు. ఓసారి మిషెలా ఏదో పార్టీకి తయారవుతున్నారు. కానీ, ఆ సందర్భానికి తగిన పర్స్ ఏదీ కనిపించలేదు. మార్కెట్లో వెతికినా దొరకలేదు. దాంతో తానే ఓ పర్సు తయారుచేసుకున్నారు. అది అందరికీ నచ్చేయడంతో? 'రొసంటికా' బ్రాండ్‌ను స్థాపించి బ్యాగ్‌లు, నగలు రూపొందిస్తున్నారు. 15 ఏళ్లుగా రొసంటికా ఓ



లగ్జరీ బ్రాండ్‌గా గుర్తింపు పొందింది. చూసే దృశ్యాలు, ప్రయాణించే ప్రదేశాలు, చుట్టూ ఉన్న ప్రకృతి? అన్నింటినీ ప్రేరణగా తీసుకుని తన ఉత్పత్తులను డిజైన్ చేస్తానని చెబుతున్నారు మిషెలా. భారతీయులు సైతం ఇష్టపడేలా పర్సులు, ప్రత్యేకించి బ్యాగులు తయారుచేస్తున్నారు. రొసంటికా ఉత్పత్తులు ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో ఉన్నాయి. కాకపోతే ధర కాస్త ఎక్కువ. అరవై నాలుగు వేల రూపాయల నుంచి లక్షా పాతికవేల వరకు ఖరీదు చేస్తున్నాయి.

# ప్రపంచంలో ఎంత పాతబడినా.. ఎన్ని చేతులు మారినా విలువ తగ్గని ఏకైక వస్తువు..

ఈ ప్రపంచంలో ఎంత పాతబడినా, ఎన్ని చేతులు మారినా విలువ తగ్గని ఏకైక వస్తువు డబ్బే! అందుకే, చాలామంది వీలైనంత ఎక్కువ డబ్బు సంపాదించాలని ఆరాట పడుతుంటారు!! ఈ కాసుల వేటలో సర్వశక్తుల్నీ ఒడ్డుతుంటారు. కోల్పోయేది ఏమీ లేనప్పుడు తెగించడంలో అర్థం ఉంది. కానీ, మేధస్సును మరిగించి, కాలాన్ని కరిగించి ఆర్జించిన సొమ్మును క్విక్ మనీ రేసులో కుమ్మరిస్తూ సమస్యలు కొనితెచ్చుకుంటున్నారు కొందరు. రెక్కలు పూర్తిగా తొడగకముందే రివ్వున ఎగిరి, శక్తిచాలక కుదేలవుతున్నారు. అడ్డాలనాడు బిడ్డలకు తల్లిదండ్రుల అండ ఉంటుంది. ఆ బిడ్డలే గడ్డాలనాడు తడబడితే.. ఆదుకునేవారు ఉండరు!! 'పైసా కమానా నహీ.. బనాయా జాతా హై' ఓ వెబ్ సిరీస్‌లోని డైలాగ్ ఇది. 'పైసలను సంపాదించడం కాదు, సృష్టించాలి' అని అర్థం! ఈ తరం పోకడ అచ్చంగా ఇలాగే తయారైంది. పొదుపు మంత్రం పఠించడం మంచిదే! మదుపు చేయడమూ ఉన్నతమైనదే! కానీ, ఎంచుకున్న మార్గం ప్రధానం. చాలామంది ఉద్యోగంలో చేరింది మొదలు అలవికాని లక్ష్యాలను నిర్దేశించుకుంటున్నారు. కెరీర్ గాడిలో పడకముందే.. నయా గాడీ కొనడానికి ఉత్సాహం కనబరుస్తున్నారు. పెద్దలు వారిస్తే.. 'వాయిదా పద్ధతుంది దేనికైనా..' అని సర్దిచెబుతున్నారు. పెండ్లి, పిల్లల ముచ్చట తీరకముందే లంకంత ఇల్లు కొనేస్తున్నారు. చేతిలో నయా పైసా లేకున్నా? మూడు నెలల పే స్లిప్పులు, ఆరు నెలల బ్యాంకు స్టేట్‌మెంట్‌తో రుణ సదుపాయం పొంది.. ఉపాయంగా ఓ ఇంటివారవుతున్నారు. పాతికేండ్లకే వాయిదాల ఉచ్చులో చిక్కుకొని.. ఒత్తిళ్లతో కుస్తీ పడుతున్నారు. పైగా తామంతా జాగ్రత్తపరులమనీ, జీవితాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తున్నామన్న భావన వ్యక్తం చేస్తుంటారు. అయితే, వీరిలో చాలామంది రోజులు గడిచే కొద్దీ 'అమ్మో! ఒకటో తారీఖు'



అనుకుంటున్నారు. ఖాతాలో జీతం క్రెడిట్ అయ్యిందన్న ఆనందంలో ఉండగానే ఈఎమ్ఐ డెబిట్ సందేశాలతో వేతన జీవులు వేదనకు గురవుతున్నారు. వాయిదాల రావుల సంగతి కాసేపు పక్కన పెట్టి, ఈజీ మనీ కోసం వెంపర్లాడే క్రేజీ ఫెలోస్ గురించి చర్చించుకుందాం. డబ్బు విలువ బాగా తెలుసనే భ్రమలో ఉంటారు వీళ్లు. రూపాయి నాణెం నాటి దానికి కరెన్సీ కట్టలను పూయిస్తామని గప్పాలు కొడుతుంటారు. రిస్క్ లేనిదెక్కడా? అంటూ లెక్చర్లు దంచుతారు. అయితే వీరిలో చాలామందికి ప్రత్యక్షంగా పనిచేసే మేధస్సు ఉండదు. బుర్రలో తొలిచే ఆలోచనలు అమలుచేసే సామర్థ్యం అంతకన్నా ఉండదు. అప్పనంగా పైసలు రావాలంటే ఏం చేయాలో అని మాత్రం సదా అన్వేషిస్తూ ఉంటారు. మ్యూచువల్ ఫండ్స్, ఈక్విటీ వంటి లాంగ్‌టర్మ్ ఇన్వెస్ట్‌మెంట్స్ వీరికి బోరింగ్ సబ్జెక్టులు. ఓనమాలు తెలియకుండానే ట్రేడింగ్‌లో ట్రెండ్ సృష్టిస్తామని బీరాలు పలుకుతుంటారు. అనుకోకుండా ఒకరోజు లాభాలు కండ్ల చూడగానే.. ప్రతిరోజూ కాసులపంట పక్కా అని తీర్మానించుకుంటారు. పెట్టుబడికి నిధులు లేకపోతే ట్రేడింగ్‌లో కింగులమని చెబుతూ అందినచోటల్లా అప్పు చేస్తారు. అవగాహనా రాహిత్యం, మితిమీరిన విశ్వాసంతో తప్పటడుగు వేసి ట్రేడింగ్ గంట మోగిన నిమిషాల్లోనే సర్వం కోల్పోయి అప్పుల ఊబిలో కూరుకుపోతారు. స్టాక్ మార్కెట్‌పై పట్టులేకుండా స్టార్‌ను నమ్ముకున్న వారిలో చాలామంది పరిస్థితి ఇదిగో ఇలాగే తయారవుతుంది. అయినా, ఎప్పుడో ఒకసారి తగిలే జాక్‌పాట్ మత్తులో ప్రతిరోజూ రిస్క్ చేస్తూ రెస్ట్‌లెస్‌గా మిగిలిపోతుంటారు. చేతిలో సెల్‌ఫోన్ ఉంటే చాలు.. డబ్బులు సంపాదించొచ్చు అనే ధోరణి ఇంకొందరిది. ఆన్‌లైన్ గేమింగ్‌ను అల్లావుద్దీన్ దీపంగా భావిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్‌తో నడమంత్రపు సిరి వస్తుందని ఆశిస్తున్నారు. అప్పు తెచ్చి మరీ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. దురదృష్టం వెక్కిరించడంతో బొక్కబోర్లాపడుతున్నారు. దీనికితోడు గతంలో అప్పు పుట్టాలంటే చెప్పులు అరిగేదాకా తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు నిమిషాల్లో రుణాలు మంజూరు అవుతున్నాయి. అప్పులు తీర్చడానికీ అప్పులిచ్చే యాప్‌లు వచ్చేశాయి. క్రెడిట్ కార్డులు ఎలాగూ ఉన్నాయి. క్రెడిట్‌కార్డు నుంచి బ్యాంకు అకౌంట్‌కు నగదు బదిలీ చేసుకునే సౌలభ్యమూ ఉంది. ఇవన్నీ నేటి తరాన్ని ఈజీ మనీ దిశగా పరుగులు పెట్టిస్తున్నాయి. ఒక్కసారి ఈ చట్రంలో ఇరుక్కుపోయారో? పులిమీద స్వారీ చేసినట్టే! తాహతుకు మించి సాహసాలు చేస్తే.. బతుకు పెనం పైనుంచి పొయ్యిలో పడ్డట్టు అవుతుంది. ఇన్వెస్ట్‌మెంట్ చేయడం తప్పుకాదు. లాభనష్టాలు అంచనా వేయగలగాలి. నష్టపోతే? ఎలా బయటపడాలో తెలిసి ఉండాలి. పూర్తి అవగాహనతో చేసే వ్యవహారాలు ఆర్థికంగా మాత్రమే ప్రభావం చూపుతాయి కానీ, మీ వ్యక్తిత్వాన్ని, జీవితాన్ని తలకిందులు చేయవని గుర్తుంచుకోండి.



# సినిమా



## మహేష్ సినిమాలో ఒడిశా నృత్యం!



ఇండియాస్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ గా ఎస్ ఎస్ ఎంబీ 29 పట్టాలెక్కిన సంగతి తెలిసిందే. ఇప్పటికే కొద్ది భాగం షూటింగ్ పూర్తి చేసుకుంది. దీనిలో భాగంగా హైదరాబాద్, ఒడిశా ప్రాంతాల్లో కీలక షెడ్యూల్స్ పూర్తి చేసారు. ఇందులో మహష్, పృధ్వీరాజ్ సుకుమార్, ప్రియాంక చోప్రా సహాప్రధాన తారాగణపైం కీలక సన్నివేశాలు చిత్రీకరించారు. ప్రత్యేకంగా రెండవ షెడ్యూల్ చాలా రోజుల పాటు ఒడిశా హిల్స్ పై జరిగిన సంగతి తెలిసిందే. ఇక్కడ నుంచే మహేష్ లుక్ సహా కొన్ని సన్నివేశాలు లీకింగ్ జరిగింది. తాజాగా ఈసినిమా గురించి మరో ఇంట్రెస్టింగ్ విషయం తెలిసింది. ఈ సినిమా కోసం ప్రియాంక చోప్రా ప్రత్యేకంగా మయూర్ భంజ్ ఛౌ అనే నృత్యాన్ని నేర్చుకుంది. ఈ నృత్యంలో ప్రసిద్ది చెందిన ఒడిశా కళాకారుడు విక్కీ భర్తయ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంది పీసీ. ఈ సందర్భంగా పీసీ తో ఉన్న అనుబంధాన్ని భర్తయా గుర్తు చేసుకున్నాడు. 'ప్రియాంక చోప్రాతో పనిచేయడం నిజంగా గొప్ప అనుభవం. ఆమె ఎంతో తెలివైంది. చాలా సరదాగా ఉంటుంది. తాను పెద్ద హీరోయిన్ అన్న భావన ఎక్కడా చూపించరు. డాన్సు రిహార్సల్స్ సమయంలో ఆమె లో ఎనర్జీ స్పూర్తిదాయం. ఈ ప్రయాణంలో నేను భాగమవ్వడం సంతోషంగా భావిస్తున్నా' అన్నారు. మయూరు భం ఛౌ అన్నది ఒడిశా రాష్ట్రంలో ప్రత్యేకమైన కళ. ఇందులో మూడు విభిన్న శైలిలు ఉంటాయి. ఇది మయూరు భౌంజ్ చౌ జిల్లాలో ప్రసిద్ది చెందింది. ఇదొక సెమీ క్లాసికల్ నృత్య రూపం. ఇతర నృత్యాల కంటే భిన్నంగా ఉంటుంది. దీని ప్రదర్శనకు ముఖానికి ఎలాంటి ముసుగులు ధరించాల్సిన పనిలేదు. ఎంతో సహజంగా ఈ డాన్సు ఉంటుంది. పీసీ ఎంతో పర్ఫెక్ట్ గా ఈ డాన్సు నేర్చుకున్నట్లు మాస్టర్ తెలిపారు.

## సన్నని నడుములో శ్రియా లెహంగా హయలు





సినిమా రంగంలో తన నటనతో ఎంతగానో మెప్పించిన శ్రియా శరణ్... ఇప్పుడు ఫ్యాషన్ రంగంలోనూ అదరగొడుతోంది. ఇటీవల ప్రముఖ డిజైనర్ లేబుల్ కోసం ఆమె చేసిన ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. మాలిబులో గార్డెన్ ఆఫ్ ఈడెన్ కలెక్షన్‌కి చెందిన ప్యాస్టెల్ బ్లూ కలర్ లెహంగా లుక్‌లో ఆమె ఎటువంటి సందేహాలకూ తావు లేకుండా గ్లామర్‌కు కొత్త నిర్వచనం ఇచ్చింది. మృదువైన రంగులు, ఆకర్షించే డిజైన్, శ్రియా నడుమున మెరిసే ఆ హావభావాలు... అన్నీ కలగలిపి ఈ లుక్‌ను అద్భుతంగా మార్చేశాయి. ఈ లుక్‌లో కనిపించిన శ్రియా లెహంగా లైట్ బ్లూ షేడ్స్‌తో నాజూకుగా ఉంది. మెరుస్తున్న బ్లౌజు డిజైన్, మ్యాచ్ అయిన స్కర్ట్‌పై ఉన్న నాజూకు పువ్వుల ఎంబ్రాయిడరీ... ఆమెను ఒక ఫెయిరీటేల్ ప్రిన్సెస్‌లా చూపించింది. ఈ ఫోటోల్లో ఆమె వేసుకున్న జుమ్కాలు, మృదువైన హెయిర్‌స్టైల్ మరింత అందాన్ని జోడించాయి. సోషల్ మీడియాలో ఈ లుక్‌కి అభిమానుల నుంచి మంచి స్పందన వస్తోంది. శ్రియా శరణ్ కెరీర్ విషయానికి వస్తే, ఆమె దక్షిణాది సినీ ఇండస్ట్రీలోనే కాదు, బాలీవుడ్‌లోను తన ప్రత్యేకతను చాటుకుంది. 'శివాజీ'లో రజనీకాంత్‌కు జోడిగా, 'గౌతమిపుత్ర శాతకర్ణి'లో బాలకృష్ణ సరసన, అలాగే హిందీలో 'దృశ్యం' సిరీస్‌లో అజయ్ దేవగన్‌కి భార్యగా ఆకట్టుకున్నారు. ఇటీవలి కాలంలోనూ ఆమె  వంటి పాన్ ఇండియా ప్రాజెక్టుల్లోనూ కనిపిస్తూ, స్టార్డమ్‌ను కొనసాగిస్తూ వస్తోంది. తన కెరీర్‌కి తిరుగులేని గుర్తింపు తెచ్చుకున్నా కూడా, శ్రియా సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్‌గా ఉండి... ప్రతి లుక్‌తోనూ ట్రెండ్ సెట్ చేస్తోంది. ఆమె గ్లామర్‌ను చూస్తే వయస్సు కేవలం ఒక నెంబర్ అనిపిస్తుంది. ఈ ఫోటోషూట్‌లోనూ ఆమె కామ్బినేషన్ ఫియర్‌లెస్ ఫ్యాషన్‌ను స్పష్టంగా చూపించింది. ప్రస్తుతం శ్రియా కొన్ని తమిళ, హిందీ సినిమాల్లో నటిస్తోంది. మరోవైపు యాడ్స్, ఫ్యాషన్ ఫోటోషూట్‌లతోనూ బిజీగా ఉంది.

## మృణాల్ రెండు పడవల ప్రయాణం!



రాజమౌళి, కన్నడ రాకింగ్ స్టార్ యష్‌ల తరహాలో టీవీ సీరియల్ నుంచి వెండితెరపై ప్రత్యక్షమైన మరాఠీ బ్యూటీ మృణాల్ ఠాకూర్. 'సీతారామం'తో తెలుగు ప్రేక్షకుల్ని పలకరించిన మృణాల్ విభిన్నమైన పాత్రలని ఎంచుకుంటూ కథానాయికగా హిందీ, తెలుగు భాషల్లో మంచి గుర్తింపుని సొంతం చేసుకుంది. మాతృభాష మరాఠీలో సినిమాలు తగ్గించి కేవలం హిందీ, తెలుగు భాషలపైనే ప్రత్యేక దృష్టిపెట్టింది. తెలుగులో నటించిన తొలి చిత్రం 'సీతారామం'తో మంచి మార్కులు కొట్టేసిన మృణాల్ ప్రస్తుతం ఆరు క్రేజీ ప్రాజెక్టలలో నటిస్తోంది. అందులో రెండు తెలుగు సినిమాలు, నాలుగు హిందీ మూవీస్. ఇందులో ముందుగా అజయ్‌దేవగన్ నటిస్తూ నిర్మిస్తున్న 'సన్నాఫ్ సర్దార్ 2' ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. దీన్ని 'సన్నాఫ్ సర్దార్'కు సీక్వెల్‌గా రూపొందించారు. తెలుగు హిట్ ఫిల్మ్ 'మర్యాద రామన్న' ఆధారంగా 'సన్నాఫ్ సర్దార్' రూపొందిన విషయం తెలిసిందే. అయితే తెలుగులో సీక్వెల్ చేయకుండానే కొత్త కథతో అజయ్‌దేవ్‌గన్ 'సన్నాఫ్ సర్దార్'కు సీక్వెల్‌ని చేస్తున్నాడు. ఇందులో అజయ్‌కి జోడీగా మృణాల్ కనిపించనుంది. యాక్షన్ కామెడీగా రూపొందుతున్న ఈ మూవీని జూలై 25న భారీగా రిలీజ్ చేస్తున్నారు. ఇందులో మృణాల్ పంజాబీ అమ్మాయిగా కనిపించనుంది. దీనితో పాటు హిందీలో మరో మూడు సినిమాలు చేస్తోంది. హై జవానీతో ఇష్క్ హోనా హై, తుమ్ హోతో, పూజా మేరీ జాన్ వంటి సినిమాల్లో నటిస్తోంది. ఇక తెలుగులో అడివి శేష్ నటిస్తున్న 'డెకాయిట్' చేస్తోంది. శృతిహాసన్ తప్పుకోవడంతో ఆ అవకాశాన్ని మృణాల్ దక్కించుకుంది. ఇక ఈ సినిమాతో పాటు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కిస్తున్న పాన్ వరల్డ్ మూవీలోనూ మృణాల్ ఠాకూర్ నటిస్తోంది. ఒటలవతీబితిబవఎవనిబి దీపికా పదుకునే మెయిన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో మృణాల్ ఠాకూర్ కూడా మరో హీరోయిన్‌గా కనిపించనుంది. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్ మృణాల్ ఠాకూర్ కెరీర్‌కు ఓ మైలురాయిలా నిలిచే అవకాశం ఉందని, ఈ సినిమాతో స్టార్ హీరోయిన్‌ల జాబితాలో మృణాల్ చేరుతుందని బాలీవుడ్ వర్గాలు అంటున్నాయి. హిందీతో పాటు తెలుగులోనూ క్రేజీ సినిమాల్లో నటిస్తూ రెండు పడవల ప్రయాణాన్ని సాఫీగా సాగిస్తున్న మృణాల్ రానున్న రోజుల్లో భారీ విజయాల్ని దక్కించుకుని స్టార్ హీరోయిన్‌ల జాబితాలో చేరడం ఖాయం.






## జూలై నుంచి ప్రభాస్ రంగంలోకి!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తోన్న 'రాజాసాబ్' రిలీజ్ తేదీ ప్రకటించిన నాటి నుంచి మళ్లీ జోష్ అందుకుంది. రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతోనూ మంచి హైప్ క్రియేట్ అయింది. అప్పటి వరకూ ఎలాంటి బజ్ లేని సినిమాకు ఒక్కసారిగా ఊపొచ్చింది. రిలీజ్ ఆలస్యమైనా? పడిపోయిన బజ్ అంతా మళ్లీ పైకి లేస్తోంది. సినిమాపై ప్రేక్షకాభిమానుల్లో ఉత్సాహం మొదలైంది. ఇప్పటికే చిత్రీకరణ ముగింపు దశకు చేరుకున్న విషయం తెలిసిందే. తాజాగా మరో కొత్త అప్ డేట్ బయటకు వచ్చింది. త్వరలో మొదలు కాబోయే కొత్త షెడ్యూల్ షూటింగ్ లో ప్రభాస్ జూలై మొదటి వారం నుంచి పాల్గొంటాడు. హైదరాబాద్ లో నిర్మించిన ప్యాలెస్ సెట్ లో ప్రభాస్ తో పాటు ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. దీంతో షూటింగ్ దాదాపు పూర్తయినట్లేనని తెలుస్తోంది. అనంతరం పాటల చిత్రీకరణకు రంగం సిద్ధమవుతుంది. పాటలకు సంబంధించి విదేశాలు వెళ్లనున్నట్లు సమాచారం. ఇండియాలో కూడా కొన్ని ఎగ్జోటిక్ లోకేషన్లలో పాటల చిత్రీకరణ ఉంటుందని తెలిసింది. అందులో భాగంగా కశ్మీర్ లో ఓ పాట ప్లాన్ చేస్తున్నారట. వీటికి సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది. డార్లింగ్ 'రాజాసాబ్' కు డేట్లు ఇచ్చాడంటే పౌజీ నుంచి విరామం దొరికినట్లు తెలుస్తోంది. భారీ వార్ అండ్ లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్లో పౌజీ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా కోసం ప్రభాస్ శారీరకంగానూ ఎక్కువ కష్టపడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో రాజాసాబ్ కు పూర్తి స్థాయిలో డేట్లు కేటాయించలేకపోయారు. పౌజీకి విరామం ఇచ్చిన సమయంలో ఈ సినిమాకు డేట్లు ఇస్తున్నారు. ఈ కారణంగానే రిలీజ్ ఆలస్యమవుతుంది. ఎట్టకేలకు రాజాసాబ్ ముగింపు దశకు చేరుకుంది. కాబట్టి ఈ షెడ్యూల్ తో ప్రభాస్ పోర్షన్ అంతా పూర్తవుతుంది. అటుపై మళ్లీ పాటల చిత్రీకరణ కోసం డేట్లు ఇవ్వాల్సి ఉంటుంది.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**